జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ

- లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సీఎం చంద్రబాబు



**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని....ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం మిగతా.. 2లో

● 'కుల'కలం

# కులగణనలోనూ 'రెడ్డి'కార్పెట్!

- కులగణనపై కాంగ్రెస్ ప్రచారహోరు
- రాహుల్ వల్లే అది సాధ్యమైందంటూ పబ్లిసిటీ
- తెలంగాణలో బీసీల తాజా లెక్క 46.25 శాతం
- అంటే బీసీల జనాభా 1,64,09,179 మంది
- కేసీఆర్ సకలజనుల సర్వేలో బీసీల సంఖ్య 51 శాతం
- మరి 21 లక్షలమంది బీసీలు ఎటుపోయారు?
- ఎన్యూమరేటర్లు తమ ఇళ్లకు రాలేదంటున్న బీసీ నేతలు
- కులగణనలో మాయచేశారంటూ మండిపాటు
- చెత్తబుట్టలో పారేస్తామని బీసీ సంఘాల ఫైర్
- తాజా లెక్కల ప్రకారం మరి బీసీలకు 58 అసెంబ్లీ, 8 ఎంపీ సీట్లు ఇస్తారా?
- అదే దామాషా ప్రకారం ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులూ ఇస్తారా?
- క్యాబినెట్‌లోనూ 46 శాతం ప్రకారం మంత్రి పదవులను భర్తీ చేస్తారా?
- దానికంటే ముందు మరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని మార్చేస్తారా?
- కులగణన ప్రకారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీసీ అభ్యర్థిని ప్రకటిస్తారా?
- మరో డిప్యూటీ సీఎం పదవిని బీసీకి ఇస్తారా?
- పదవుల్లో 46 శాతం కోటా ఇవ్వకపోతే కాంగ్రెస్‌కు కష్టాలే
- కాంగ్రెస్‌కు 'కుల'సంకటం




(మార్తి సుబ్రహ్మణ్యం)

కాంగ్రెస్ యువరాజు రాహుల్‌గాంధీ ఆదేశాలతో కులగణన చేసి.. దేశానికి ఆదర్శంగా నిలిచామని ప్రచారం చేసుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్‌పార్టీకి, ఇప్పుడు ఇదే అదే అంశం కుల సంకటంగా పరిణమించింది. ప్లానింగ్ డిపార్టుమెంట్ అధికారికంగా ప్రభుత్వానికి నివేదించిన నివేదిక ప్రకారం.. తెలంగాణలో బీసీల జనాభా 1,64,09,179. అంటే మొత్తం జనాభాలో 46.25 అన్నమాట. మళ్లీ ముస్లిం బీసీల సంఖ్య 35,76,588. అంటే 10.08 శాతమన్నమాట. దీన్నిబట్టి తెలంగాణలో బీసీల జనాభానే సింహభాగమన్నది స్పష్టమవుతుంది. ఇంతవరకూ బాగానేఉంది. కులాల లెక్క తేల్చడంతో అందరికీ దానిపై ఒక స్పష్టత వచ్చినట్టయింది.

అయితే గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. 2015లో నిర్వహించిన సకలజనులసర్వేలో మాత్రం, బీసీల శాతం 51.08గా తేలింది. మరి ఈ కొద్దికాలంలో ఆ 5 శాతం బీసీలు ఏమయ్యారు? చనిపోయారా? లేక ఇతర రాష్ట్రాలకు గానీ, గల్ఫ్‌కుగానీ వలస వెళ్లారా? వారి జనాభా పెరగకుండా ఎలా తగ్గింది? అంటే బహుశా బీసీలు అత్యంత కఠినంగా జనాభా నియంత్రణ పాటిస్తున్నారా? అన్నదే ఇప్పుడు జరుగుతున్న చర్చ.

ఈ చర్చను పక్కకుపెడితే..రాహుల్ ఆదేశాలతో కులగణనను విజయవంతం చేశామని, సీఎం రేవంత్ నుంచి మంత్రుల వరకూ ఒకరినొకరు అభినందించుకుంటున్నారు. దీనిని రేపటి మంత్రివర్గ సమావేశంలోనూ, తర్వాత అసెంబ్లీ సమావేశంలోనూ ప్రవేశపెట్టి ఆమోదించడం వరకూ బాగానే ఉంటుంది. ఆమేరకు కులగణన చేసిన ఘనత కాంగ్రెస్‌లో ఖాతాలో కలుస్తుంది. ఈ లెక్కలతో ప్రభుత్వం-పార్టీ భవిష్యత్తు వ్యూహాలకు అక్కరకొస్తుంది.

అయితే కులగణన వ్యవహారం.. కాంగ్రెస్‌కు రాజకీయంగా పితలాటకంగా పరిణమించనుంది. ఇప్పటికే జనాభాలో పిడికెడు శాతం ఉన్న రెడ్లకే సీఎం, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్లు ఇస్తున్నారంటూ తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సారథ్యంలో, హన్మకొండలో జరిగిన సభ నిప్పులు కురిపించింది. ఈ రాష్ట్రానికి రేవంత్‌రెడ్డే చివరి మిగతా.. 2లో





## ఇది జానారెడ్డి సర్వే!


- జానారెడ్డి.. ఇంకా ఎంతమంది బీసీల రక్తం తాగుతావ్?
- కేసీఆర్ సర్వేనే కరెక్ట్
- కాంగ్రెస్ సర్కారు బీసీలను మోసం చేసింది
- కాంగ్రెస్ సర్కారుపై సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తిరుగుబాటు
- జానారెడ్డిపై విమర్శలకు భగ్గుమంటున్న నల్లగొండ రెడ్లు
- మహబూబ్‌నగర్ రెడ్లను మల్లన్న ఎందుకు విమర్శించడం లేదు?
- రేవంత్‌ను విడిచి జానారెడ్డిపై విమర్శల వెనుక వ్యూహ మేమిటి?
- కమిటీలో ఉన్న బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా బీసీలకు ద్రోహం చేసినట్టేనా?
- మల్లన్నకు పార్టీలో ఎవరి మద్దతు ఉంది?
- పీసీసీ అధ్యక్షుడు చర్యలు తీసుకోరా?
- తెలంగాణ కాంగ్రెస్‌లో 'కుల'కలం



7లో..

## మహారాష్ట్రలో తొలి ఏఐ యూనివర్సిటీ

భారతదేశంలో తొలి ఏఐ యూనివర్సిటీ మహారాష్ట్రలో ఏర్పాటు కాబోతుంది. ఈ ప్రాజెక్టు అమలు కోసం వివిధ రంగాల నిపుణులతో.. ఓ టాస్క్ ఫోర్స్ కమిటీ



ఏర్పాటైనట్టు ఆ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి ఆశిష్ షేలర్ వెల్లడించారు. ఐటీశాఖ నేతృత్వంలో.. ఏర్పాటైన ఈ కమిటీలో ఐఐటీ ముంబై, ఐఐఎం ముంబై డైరెక్టర్లు, గూగుల్ ఇండియా, మహీంద్రా గ్రూప్, ఎల్అండ్ లాంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఉన్నట్లు తెలిపారు.



## వికసిత్ భారత్‌కు కేంద్ర బడ్జెట్ దన్ను!

- బడ్జెట్ కేటాయింపులు ఏపీకి ఆక్సిజన్
- గత విధ్వంస పాలనతో 30 ఏళ్లు వెనకపడిన ఏపీ
- ఇప్పుడే నిలదొక్కుకుంటున్నాం.. 15% వృద్ధి రేటు లక్ష్యం
- ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే... అదే మైనస్
- బీజేపీ గెలుపుతోనే ఢిల్లీలో అభివృద్ధి, సంక్షేమం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి

**న్యూఢిల్లీ:** వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు. 2025-26 బడ్జెట్, ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు మిగతా.. 2లో



03

ఏపీకి అంబులెన్సులు ఇచ్చిన 'సూద్ చారిటీ ఫౌండేషన్'



03

కులగణన సర్వే రిపోర్టులను చెత్తబుట్టలో వేస్తాం



03

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

## పోటీ పడదాం..అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం


- ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం
- ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ



**ఉండవల్లి:** ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యాజ మాన్యాలతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం. పోటీ పడదాం.. అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దామని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. విద్యాశాఖ మంత్రిగా నాపై పవిత్ర బాధ్యత ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత మిగతా.. 2లో

- కళాశాలల యాజమాన్యాలకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి
- క్యాలెండర్ ప్రకారం ఫీజు రీ యింబర్స్‌మెంట్ విడుదలకు వినతి



## ఇంజనీరింగ్ విద్యలో నాణ్యతను పెంచండి

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఉండవల్లి నివాసంలో ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రాథమికస్థాయి నుంచే పరివర్తన తేవాలన్నది తమ లక్ష్యమని అన్నారు.

ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్ళుగా సంస్కరణలు లేవు, తాను హెచ్ ఆర్ డి మంత్రి అయ్యాక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నది తమ ఉద్దేశంగా పేర్కొన్నారు.సంస్కరణలుఅమలుచేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దు కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఏదైనా విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ ఏడాది ఆర్ టిఎఫ్ స్కాలర్ షిప్ లకు సంబంధించి తొలివిడతలో రూ.788 కోట్లకు, ఇప్పటికే 571.96 కోట్లు విడుదల చేశామని, రెండు, మూడు రోజుల్లో మిగిలిన 216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్, ఆర్ అండ్ డి, ఇన్నొవేషన్స్‌పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్లేస్ మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి మిగతా.. 2లో

## జగన్ తన పతనానికి పునాది వేసుకున్న రోజు

- ఉద్యోగులపై జగన్ ఉక్కుపాదం 'ఫలితం'
- అపాయింట్‌మెంట్ల విషయంలో లెక్కలేనితనం చూపించే పాలకులకు ఉద్యోగుల షాక్ ఒక గుణపాఠం
- ఉద్యోగులతో గేమ్స్ యమా డేంజర్



**విజయవాడ:** రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు తమ తమ డిమాండ్ లా కోసం ఉద్యమించాలని ఎప్పటిలాగానే ధర్నా కు పిలుపునిస్తే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు లను పంపించి ఉద్యమ నేతలను ముఖ్యంగా ఉపాధ్యాయులకు చుక్కలు చూపించారు నాటి ప్రభుత్వ పెద్దలు.మరీ దరిద్రంగా అప్పటికి క్రితం ఎన్నికల్లో వైసిపి కి, పోస్టల్ బ్యాలెట్ లు మొత్తం వేయించిన మాకు తెలిసిన ఒక ఉపాధ్యాయ నేతను, ఇంటి ముందు ఇద్దరు కానిస్టేబుల్స్ ను పంపి నిర్బంధించారు.

అంతే హా ఏం పోతాం లే అనుకున్న ఉద్యోగుల్లో కసి రగిల్చి, మారు వేషాల్లో, వికలాంగుల వేషంలో ఎలాగోలా మొత్తం లక్ష మంది దాకా విజయవాడ చేరుకుని రచ్చ రచ్చ చేశారు. ఆ వీడియోలు న్యూస్ రాష్ట్రం నలుమూలలా చేరటమే కాక, వైసీపీకి అనుకూలమైన ఉద్యోగులు కూడా వ్యతిరేకంగా మారారు. ఆ సభ సక్సెస్ అవ్వటం జీర్ణించుకోలేని నాటి జగన్ సర్కార్.. ఉపాధ్యాయులకు జీతాల విషయం లో ప్రతీ నెలా ప్రత్యక్ష నరకం చూపించి, 15 వ తేదీ వచ్చినా కాలయాపన చేసింది.

దెబ్బకు ఆ వ్యతిరేకత కాస్తా ద్వేషంగా మారే స్థాయికి వెళ్ళింది.వ్యతిరేకత ద్వేషం తగ్గించే ప్రయత్నం చేశారా అంటే, సజ్జల చేసిన వాఖ్యలు వ్యతిరేకత ను కాస్తా ద్వేషం స్థాయికి పెంచాయి. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జస్ట్ జగన్ ను కలిసి మాట్లాడాలి అనుకున్నారు. ఆయన దైవాంశ సంభూతుడు గా ఫీల్ అయ్యి సజ్జల ను పంపాడు చర్చలకు. ఆ చర్చల్లో సజ్జల చూపిన ఆటిట్యూడ్ వాళ్ళను శాశ్వతంగా దూరం చేసింది.

ఆ తర్వాత వాళ్ళు .. కనపడ్డ ప్రతీ ఒక్కరికీ వ్యతిరేకత నూరి పోశారు. . ఉపాధ్యాయులు ఎన్నికల్లో దొంగ మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ

- లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సీఎం చంద్రబాబు



**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని....ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం

మిగతా.. 2లో

● 'కుల'కలం

# కులగణనలోనూ 'రెడ్డి'కార్పెట్!

- కులగణనపై కాంగ్రెస్ ప్రచారహోరు
- రాహుల్ వల్లే అది సాధ్యమైందంటూ పబ్లిసిటీ
- తెలంగాణలో బీసీల తాజా లెక్క 46.25 శాతం
- అంటే బీసీల జనాభా 1,64,09,179 మంది
- కేసీఆర్ సకలజనుల సర్వేలో బీసీల సంఖ్య 51 శాతం
- మరి 21 లక్షలమంది బీసీలు ఎటుపోయారు?
- ఎన్యూమరేటర్లు తమ ఇళ్లకు రాలేదంటున్న బీసీ నేతలు
- కులగణనలో మాయచేశారంటూ మండిపాటు
- చెత్తబుట్టలో పారేస్తామని బీసీ సంఘాల ఫైర్
- తాజా లెక్కల ప్రకారం మరి బీసీలకు 58 అసెంబ్లీ, 8 ఎంపీ సీట్లు ఇస్తారా?
- అదే దామాషా ప్రకారం ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులూ ఇస్తారా?
- క్యాబినెట్‌లోనూ 46 శాతం ప్రకారం మంత్రి పదవులను భర్తీ చేస్తారా?
- దానికంటే ముందు మరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని మార్చేస్తారా?
- కులగణన ప్రకారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీసీ అభ్యర్థిని ప్రకటిస్తారా?
- మరో డిప్యూటీ సీఎం పదవిని బీసీకి ఇస్తారా?
- పదవుల్లో 46 శాతం కోటా ఇవ్వకపోతే కాంగ్రెస్‌కు కష్టాలే
- కాంగ్రెస్‌కు 'కుల'సంకటం




(మార్తి సుబ్రహ్మణ్యం)

కాంగ్రెస్ యువరాజు రాహుల్‌గాంధీ ఆదేశాలతో కులగణన చేసి.. దేశానికి ఆదర్శంగా నిలిచామని ప్రచారం చేసుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్‌పార్టీకి, ఇప్పుడు ఇదే అదే అంశం కుల సంకటంగా పరిణమించింది. ప్లానింగ్ డిపార్టుమెంట్ అధికారికంగా ప్రభుత్వానికి నివేదించిన నివేదిక ప్రకారం.. తెలంగాణలో బీసీల జనాభా 1,64,09,179. అంటే మొత్తం జనాభాలో 46.25 అన్నమాట. మళ్లీ ముస్లిం బీసీల సంఖ్య 35,76,588. అంటే 10.08 శాతమన్నమాట. దీన్నిబట్టి తెలంగాణలో బీసీల జనాభానే సింహభాగమన్నది స్పష్టమవుతుంది. ఇంతవరకూ బాగానేఉంది. కులాల లెక్క తేల్చడంతో అందరికీ దానిపై ఒక స్పష్టత వచ్చినట్టయింది.

అయితే గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. 2015లో నిర్వహించిన సకలజనులసర్వేలో మాత్రం, బీసీల శాతం 51.08గా తేలింది. మరి ఈ కొద్దికాలంలో ఆ 5 శాతం బీసీలు ఏమయ్యారు? చనిపోయారా? లేక ఇతర రాష్ట్రాలకు గానీ, గల్ఫ్‌కుగానీ వలస వెళ్లారా? వారి జనాభా పెరగకుండా ఎలా తగ్గింది? అంటే బహుశా బీసీలు అత్యంత కఠినంగా జనాభా నియంత్రణ పాటిస్తున్నారా? అన్నదే ఇప్పుడు జరుగుతున్న చర్చ.

ఈ చర్చను పక్కకుపెడితే..రాహుల్ ఆదేశాలతో కులగణనను విజయవంతం చేశామని, సీఎం రేవంత్ నుంచి మంత్రుల వరకూ ఒకరినొకరు అభినందించుకుంటున్నారు. దీనిని రేపటి మంత్రివర్గ సమావేశంలోనూ, తర్వాత అసెంబ్లీ సమావేశంలోనూ ప్రవేశపెట్టి ఆమోదించడం వరకూ బాగానే ఉంటుంది. ఆమేరకు కులగణన చేసిన ఘనత కాంగ్రెస్‌లో ఖాతాలో కలుస్తుంది. ఈ లెక్కలతో ప్రభుత్వం-పార్టీ భవిష్యత్తు వ్యూహాలకు అక్కరకొస్తుంది.

అయితే కులగణన వ్యవహారం.. కాంగ్రెస్‌కు రాజకీయంగా పితలాటకంగా పరిణమించనుంది. ఇప్పటికే జనాభాలో పిడికెడు శాతం ఉన్న రెడ్లకే సీఎం, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్లు ఇస్తున్నారంటూ తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సారథ్యంలో, హన్మకొండలో జరిగిన సభ నిప్పులు కురిపించింది. ఈ రాష్ట్రానికి రేవంత్‌రెడ్డే చివరి

మిగతా.. 2లో






## ఇది జానారెడ్డి సర్వే!

- జానారెడ్డి.. ఇంకా ఎంతమంది బీసీల రక్తం తాగుతావ్?
- కేసీఆర్ సర్వేనే కరెక్ట్
- కాంగ్రెస్ సర్కారు బీసీలను మోసం చేసింది
- కాంగ్రెస్ సర్కారుపై సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తిరుగుబాటు
- జానారెడ్డిపై విమర్శలకు భగ్గుమంటున్న నల్లగొండ రెడ్లు
- మహబూబ్‌నగర్ రెడ్లను మల్లన్న ఎందుకు విమర్శించడం లేదు?
- రేవంత్‌ను విడిచి జానారెడ్డిపై విమర్శల వెనుక వ్యూహ మేమిటి?
- కమిటీలో ఉన్న బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా బీసీలకు ద్రోహం చేసినట్టేనా?
- మల్లన్నకు పార్టీలో ఎవరి మద్దతు ఉంది?
- పీసీసీ అధ్యక్షుడు చర్యలు తీసుకోరా?
- తెలంగాణ కాంగ్రెస్‌లో 'కుల'కలం

7లో..

## మహారాష్ట్రలో తొలి ఏఐ యూనివర్సిటీ

భారతదేశంలో తొలి ఏఐ యూనివర్సిటీ మహారాష్ట్రలో ఏర్పాటు కాబోతుంది. ఈ ప్రాజెక్టు అమలు కోసం వివిధ రంగాల నిపుణులతో.. ఓ టాస్క్ ఫోర్స్ కమిటీ



ఏర్పాటైనట్టు ఆ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి ఆశిష్ షేలర్ వెల్లడించారు. ఐటీశాఖ నేతృత్వంలో.. ఏర్పాటైన ఈ కమిటీలో ఐఐటీ ముంబై, ఐఐఎం ముంబై డైరెక్టర్లు, గూగుల్ ఇండియా, మహీంద్రా గ్రూప్, ఎల్అండ్ లాంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఉన్నట్లు తెలిపారు.



## వికసిత్ భారత్‌కు కేంద్ర బడ్జెట్ దన్ను!

- బడ్జెట్ కేటాయింపులు ఏపీకి ఆక్సిజన్
- గత విధ్వంస పాలనతో 30 ఏళ్లు వెనకపడిన ఏపీ
- ఇప్పుడే నిలదొక్కుకుంటున్నాం.. 15% వృద్ధి రేటు లక్ష్యం
- ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే... అదే మైనస్
- బీజేపీ గెలుపుతోనే ఢిల్లీలో అభివృద్ధి, సంక్షేమం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి

**న్యూఢిల్లీ:** వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు. 2025-26 బడ్జెట్, ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు

మిగతా.. 2లో



ఏపీకి అంబులెన్సులు ఇచ్చిన 'సూద్ చారిటీ ఫౌండేషన్'

03



కులగణన సర్వే రిపోర్టులను చెత్తబుట్టలో వేస్తాం

03



పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

03

## పోటీ పడదాం..అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం

- ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం
- ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ



**ఉండవల్లి:** ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యాజ మాన్యాలతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం. పోటీ పడదాం.. అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దామని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. విద్యాశాఖ మంత్రిగా నాపై పవిత్ర బాధ్యత ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత

మిగతా.. 2లో

- కళాశాలల యాజమాన్యాలకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి
- క్యాలెండర్ ప్రకారం ఫీజు రీ యింబర్స్‌మెంట్ విడుదలకు వినతి



## ఇంజనీరింగ్ విద్యలో నాణ్యతను పెంచండి

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఉండవల్లి నివాసంలో ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రాథమికస్థాయి నుంచే పరివర్తన తేవాలన్నది తమ లక్ష్యమని అన్నారు.

ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్ళుగా సంస్కరణలు లేవు, తాను హెచ్ ఆర్ డి మంత్రి అయ్యాక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నది తమ ఉద్దేశంగా పేర్కొన్నారు.సంస్కరణలుఅమలుచేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దు కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఏదైనా విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ ఏడాది ఆర్ టిఎఫ్ స్కాలర్ షిప్‌లకు సంబంధించి తొలివిడతలో రూ.788 కోట్లకు, ఇప్పటికే 571.96 కోట్లు విడుదల చేశామని, రెండు, మూడు రోజుల్లో మిగిలిన 216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్, ఆర్ అండ్ డి, ఇన్నొవేషన్స్‌పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్లేస్ మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి

మిగతా.. 2లో

## జగన్ తన పతనానికి పునాది వేసుకున్న రోజు

- ఉద్యోగులపై జగన్ ఉక్కుపాదం 'ఫలితం'
- అపాయింట్‌మెంట్ల విషయంలో లెక్కలేనితనం చూపించే పాలకులకు ఉద్యోగుల షాక్ ఒక గుణపాఠం
- ఉద్యోగులతో గేమ్స్ యమా డేంజర్



**విజయవాడ:** రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు తమ తమ డిమాండ్ లా కోసం ఉద్యమించాలని ఎప్పటిలాగానే ధర్నా కు పిలుపునిస్తే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు లను పంపించి ఉద్యమ నేతలను ముఖ్యంగా ఉపాధ్యాయులకు చుక్కలు చూపించారు నాటి ప్రభుత్వ పెద్దలు.మరీ దరిద్రంగా అప్పటికి క్రితం ఎన్నికల్లో వైసిపి కి, పోస్టల్ బ్యాలెట్ లు మొత్తం వేయించిన మాకు తెలిసిన ఒక ఉపాధ్యాయ నేతను, ఇంటి ముందు ఇద్దరు కానిస్టేబుల్స్ ను పంపి నిర్బంధించారు.

అంతే హా ఏం పోతాం లే అనుకున్న ఉద్యోగుల్లో కసి రగిల్చి, మారు వేషాల్లో, వికలాంగుల వేషంలో ఎలాగోలా మొత్తం లక్ష మంది దాకా విజయవాడ చేరుకుని రచ్చ రచ్చ చేశారు. ఆ వీడియోలు న్యూస్ రాష్ట్రం నలుమూలలా చేరటమే కాక, వైసీపీకి అనుకూలమైన ఉద్యోగులు కూడా వ్యతిరేకంగా మారారు. ఆ సభ సక్సెస్ అవ్వటం జీర్ణించుకోలేని నాటి జగన్ సర్కార్.. ఉపాధ్యాయులకు జీతాల విషయం లో ప్రతీ నెలా ప్రత్యక్ష నరకం చూపించి, 15 వ తేదీ వచ్చినా కాలయాపన చేసింది.

దెబ్బకు ఆ వ్యతిరేకత కాస్తా ద్వేషంగా మారే స్థాయికి వెళ్ళింది.వ్యతిరేకత ద్వేషం తగ్గించే ప్రయత్నం చేశారా అంటే, సజ్జల చేసిన వాఖ్యలు వ్యతిరేకత ను కాస్తా ద్వేషం స్థాయికి పెంచాయి. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జస్ట్ జగన్ ను కలిసి మాట్లాడాలి అనుకున్నారు. ఆయన దైవాంశ సంభూతుడు గా ఫీల్ అయ్యి సజ్జల ను పంపాడు చర్చలకు. ఆ చర్చల్లో సజ్జల చూపిన ఆటిట్యూడ్ వాళ్ళను శాశ్వతంగా దూరం చేసింది.

ఆ తర్వాత వాళ్ళు .. కనపడ్డ ప్రతీ ఒక్కరికీ వ్యతిరేకత నూరి పోశారు. . ఉపాధ్యాయులు ఎన్నికల్లో దొంగ

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, ఫిబ్రవరి 2025 ||




# వికసిత్ భారత్‌కు కేంద్ర బడ్జెట్ దన్ను!

మొదటి పేజీ తరువాయి..
చూస్తోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఏపీకి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

ఏపీకి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోదీ ప్రభుత్వం ముందుకెళుతోంది. దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్ అని తెలుగుకవి గురజాడ అప్పారావు చెప్పిన సూక్తిని బడ్జెట్ తొలి వ్యాఖ్యాల్లో ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్ లో రూ. 5,936 కోట్లు కేటాయించింది. విశాఖ స్టీల్ ను ఆదుకునేందుకు బడ్జెట్ కు ముందే కేంద్రం రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, విశాఖ-చెన్నై కారిడార్‌కు రూ.285 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు ప్రకటించారు.

### ఏపీ అభివృద్ధే లక్ష్యం, విమర్శలు పట్టించుకోం

గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కుపోయింది. విభజనతోనే కాదు... గత ప్రభుత్వ విధ్వంసంతో ఏపీ దెబ్బతింది. సంపద దోచుకునేవాళ్లు కాదు... పంచేవాళ్లు కావాలి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాం. 7 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. 15 % వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాం. దావోస్ పర్యటన విజయవంతమైంది. పలు అంతర్జాతీయ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. ఉద్యో, ఉపాధి కల్పన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ప్రజలకు అంది స్తున్నాం. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్ఎంఈల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఏపీ అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఏపీకి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్రం ఇచ్చే చేయూతతో దేశంలోనే ఏపీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం.

### ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం


ఢిల్లీ మన రాజధాని. మనందరి ఆత్మ గౌరవం. మన దేశానికి వచ్చే విదేశీయులు ముందుగా వచ్చేది ఢిల్లీకే. గత పదేళ్లుగా పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ ఢిల్లీలోనే ఉంది. చేసిన పనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని పొల్యూట్ చేయాలని చూస్తున్నారు. ఢిల్లీ గల్లీల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది. యమునా నది మొత్తంగా కలుషితమైంది. వాయు కాలుష్యం అయితే భరించలేని స్థితిలో ఉంది. ఢిల్లీకి ఎవరూ వచ్చేందుకు ఇష్టపడటం లేదు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కనుక ప్రజలు ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు.



పెడన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్, యూనిట్, ఎన్డీప కూటమి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెడన ఎంఎల్ఏ కాగిత కృష్ణ ప్రసాద్, ఎంఎల్‌సి ఎన్నికల పరీలకులు గొట్టుముక్కల రఘురామరాజు పార్టీ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి సురేష్, బీజేపీ నాయకులు ముఖ్య అతిథిలుగా హాజరు అయ్యారు.

# కులగణనలోనూ 'రెడ్డి'కార్పెట్!

మొదటి పేజీ తరువాయి..
సీఎం అని గర్జించింది. పిడికెడుమంది లేని రెడ్లకు 60 మంది ఎమ్మెల్యేలు, జనాభాలో 60 శాతం మంది ఉన్న బీసీలకు 19మంది ఎమ్మెల్యేలున్నారు. ఈ సీట్లు మీ అయ్యజాగీరా? మీ అబ్బసొత్తా? ఓట్లు



KULA GANANA SURVEY

| Caste | 17-08-2014 Population | Percentage | Caste | 2024 Population | Percentage | Difference |
|---|---|---|---|---|---|---|
| SC | 63,60,158 | 18% | SC | 61,84,319 | 17.43% | -1,75,839 |
| ST | 36,02,288 | 10 | ST | 37,05,929 | 10.48% | +1,03,641 |
| BC | 1,85,61,856 | 51% | BC | 1,64,09,179 | 46.25% | -21,52,677 |
| Muslims | 46,25,062 | 13% | Muslims | 44,59,012 | 12.56% | -1,66,050 |
| Others/Forward Caste | 31,29,160 | 8% | Others/Forward Caste | 47,19,115 | 13.31% | +15,89,955 |
| Total | 3,63,95,796 | | Total | 3,54,77,554 | | -9,18,242 |
| Hindu BC | | 51% | Hindu BC | | 46.25 | |
| Muslim BC | | 10% | Muslim BC | | 10.08 | |
| Total | | 61% | Total | | 56.33 | |
| OC Hindu | | 8% | OC Hindu | | 13.31 | |
| OC Muslim | | 3% | OC Muslim | | 2.48 | |
| Total | | 11% | Total | | 15.79 | |

మావి..సీట్లు మీవా? అంటూ రెడ్డి సామాజికవర్గంపై, కాంగ్రెస్ దళిత-బీసీ నేతలే నిప్పులు కురిపించడం కాంగ్రెస్‌ను ఉలిక్కిపడే లా చేసింది.

ఈ నేపథ్యంలో.. ఇప్పుడు కులగణన లెక్కల ప్రకారమే రాజకీయంగా పదవులు పంచాలంటూ, తెరపైకి వచ్చిన కొత్త డిమాండ్ కాంగ్రెస్‌కు రాజకీయ సంకటంలా మారింది. ఇకపై అన్ని కులాలు కులగణనలో ప్రభుత్వం పేర్కొన్న లెక్కలు గుర్తు చేసి.. ఆ దామాషా

### నరేందర్‌రెడ్డి అభ్యర్థిత్వంపై సంకటం

దానికంటే ముందు సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు.. కులగణన అమలుపై చిత్తశుద్ధి అంశం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వ్యవహారంతో తేలిపోనుంది. కరీంనగర్-ఆదిలాబాద్-నిజాబాబాద్-ఉమ్మడి మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ నరేందర్‌రెడ్డిని ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించింది. అక్కడ బీసీ , వెలమ నేతలు రేసులో ఉన్నప్పటికీ రెడ్డి అభ్యర్థినే ప్రకటించారు.

నిజానికి కరీంనగర్,మెదక్, నిజామాబాద్‌లో ముదిరాజ్, మున్నూరు కాపు, పద్మశాలికులాల సంఖ్య ఎక్కువ. ఆదిలాబాద్‌లో ఎస్టీ, ఎస్సీలు, బీసీల సంఖ్య ఎక్కువ. విచిత్రంగా ఈ జిల్లాల్లో రెడ్ల జనాభా పెద్దగా లేదు. అయినా కాంగ్రెస్ పార్టీ రెడ్డి అభ్యర్థిని ప్రకటించడంపైకాంగ్రెస్‌లోని బీసీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఇన్ని జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థికి అర్హుడైన ఒక్క బీసీ కూడా రేవంత్‌రెడ్డికి కనిపించలేదా? పీసీసీ అధ్యక్షుడు స్వయంగా బీసీ అయి ఉండి కూడా రెడ్డి అభ్యర్థిని ఖరారు చేస్తుంటే మౌనంగా ఉండటం ఆశ్చర్యంగా ఉందని బీసీ సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

అయితే ఇప్పుడు కులగణన నివేదికను ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. ముందు తన సిద్ధాంతాన్ని తొలుత వచ్చిన గాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా నిరూపించుకోవడం కాంగ్రెస్‌కు అనివార్యంగా మారింది. అంటే కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన నరేందర్‌రెడ్డిని మార్చి, ఆయన స్థానంలో ఒక బీసీని ప్రకటించాల్సి ఉంది. ఇంకా బీ ఫారాలు ఇవ్వనందున, అది పెద్ద కష్టమేమీకాదు. గతంలో కూడా ఎన్నికల సమయాల్లో ఇలాగే అభ్యర్థుల జాబితాను మార్చిన సందర్భాలు కోకొల్లలు. ఆ దారిలోనే నరేందర్‌రెడ్డి స్థానంలో ఒక బీసీ నేత పేరును ప్రకటించక తప్పని పరిస్థితి. ఇక్కడ రెడ్డి అభ్యర్థిని మార్చి, బీసీ అభ్యర్థి పేరు ప్రకటిస్తేనే కాంగ్రెస్‌కు బీసీకులగణనపై చిత్తశుద్ధి ఉన్న సంకేతాలు వెళతాయి. లేకపోతే అదే రెడ్డి అభ్యర్థిని ప్రకటిస్తే మాత్రం.. కులగణన కేవలం కంటితుడుపు మాత్రమేనన్న విమర్శ ఎదుర్కొనేందుకు అవకాశం కల్పిస్తుంది.

ప్రకారం తమకు, సీట్లు-పదవుల వాటా కావాలని పిడికిలి బిగించే ప్రమాదం కనిపిస్తోంది. అందుకు తీన్మార్ మల్లన్న నిర్వహించిన హన్మకొండ బీసీ సభ స్ఫూర్తిగా నిలిచింది.

***


ఆ ప్రకారంగా.. 119 అసెంబ్లీ స్థానాల్లో బీసీలకు 58, పార్లమెంటుకు 9మంది సీట్లకు బీసీ అభ్యర్థులను ప్రకటించడం అనివార్యమవుతుంది. అదేవిధంగా రాజ్యసభ ఎంపీ, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో కూడా 46 శాతం బీసీలకు ఇవ్వకతప్పదు. దానికంటేముందు.. క్యాబినెట్‌లో కూడా 46 శాతం మంది బీసీలను తీసుకోక తప్పనిసరి పరిస్థితి. ప్రస్తుతం ఎస్సీ నుంచి డిప్యూటీ సీఎంగా ఒక్కరే ఉన్నారు.

తాజా కులగణన నేపథ్యంలో.. బీసీలకు మరో డిప్యూటీ సీఎం ఇవ్వాల్సి వస్తుంది. త్వరలో క్యాబినెట్ విస్తరణ జరగనున్న నేపథ్యంలో.. బీసీలకు డిప్యూటీ సీఎంతోపాటు, 46 శాతం మంత్రి పదవులతో మంత్రివర్గం ఏర్పాటుచేయడం అనివార్యమవుతుంది. ఈ దామాషాను అమలుచేస్తే, తెలంగాణలోని బీసీ వర్గాలు కాంగ్రెస్ వైపు గంపగుత్తగా నడిచే అవకాశం ఉంటుంది.

అదే ఒకవేళ కులగణన నివేదిక ప్రకారం.. పదవుల్లో 46 శాతం పాటించకపోతే మాత్రం, ఇదే అంశం కాంగ్రె స్ పతనాన్ని శాసించేందుకు కారణమవుతుందని కాంగ్రెస్ బీసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. కాగా 21 లక్షలమంది బీసీలను తగ్గించి ఇచ్చిన కులగణన నివేదికను, తాము చెత్తబుట్టలో పారేస్తామని బీసీ సంఘాలు విరుచుకుపడుతున్నాయి. ఈడబ్ల్యుఎస్ కోటాలోని వారి కోసమే బీసీల సంఖ్య తగ్గించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వ్యతిరేకి అని బీసీ సంఘం జాతీయ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ మండిపడ్డారు.

### ఆ 5 శాతం బీసీలు ఏమయ్యారు?:బీసీ

"కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 2015లో నిర్వహించిన సకలజనుల సర్వేలో బీసీల జనాభా 51.08 శాతమని తేల్చారు. మరి ఇప్పుడేమో 46.25 శాతం అంటున్నారు. ఆ లెక్కన అప్పటి 5 శాతం బీసీలు ఎటుపోయారు? మూకుమ్మడి ఆత్మహత్యలు చేసుకున్నారా? పక్కరాష్ట్రాలకు, పరాయిదేశాలకు పారిపోయారా? ఇన్నేళ్ల కాలంలో బీసీల జనాభా ఎందుకు పెరగలేదు? బీసీలేమైనా జనాభా నియంత్రణ కఠినంగా అమలుచేస్తున్నారా? కేసీఆర్ హయాంలో 51 శాతం ఉన్న బీసీల జనాభా ఇప్పుడు సహజంగా పెరగాలి కదా? అసలు ఎన్యూమరేటర్లు చాలామంది ఇళ్లకు వెళ్లలేదు. సంపూర్ణ సర్వే చేసి ఉంటే బీసీల జనాభా మరో 10 శాతం పెరిగి ఉండేద"ని బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య వ్యాఖ్యానించారు.



కులగణనను తాము తప్పు పట్టడం లేదని, అయితే అది సమగ్రంగా జరిగిఉంటే.. మరో 10 శాతం బీసీలు పెరిగేవారన్నదే తమ వాదన అన్నారు. ఈ కులగణనలోని 10.08 శాతం ముస్లిం బీసీలను.. 46 శాతం బీసీలలో కలపకుండా కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, బీసీ సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలన్నారు. గతంలో వైఎస్ చేసిన తప్పుల వల్ల 10 శాతం హిందూ బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టపోతున్నారని, అందుకు గతంలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికలే నిదర్శనమన్నారు. ముస్లిం బీసీలను, హిందూ బీసీల్లో కలపవద్దని, దానివల్ల హిందూ బీసీలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

'నిజానికి ముస్లిం బీసీల వ్యవహారం సుప్రీంకోర్టు రాజ్యాంగబెంచ్ వద్ద 2009 నుంచి పెండింగ్‌లో ఉంది. గతంలో కేంద్రం తాము వాదనలు వినిపించదలచుకోలేదనడంతో కోర్టు ఆ కేసు వాయిదా వేసింది. కాబట్టి రాష్ట్రంలో ఆ 10 శాతం బీసీ ముస్లిం వ్యవహారాన్ని, హిందూ బీసీలతో కలపడం న్యాయసమ్మతం కాద 'ని రామకృష్ణయ్య తేల్చారు.అసలు రెడ్డికులానికి చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఈ కమిటీ చైర్మన్‌గా నియమించడంలోనే, ప్రభుత్వానికి కులగణనపై ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో స్పష్టం చేసిందన్నారు. 'ఈ కమిటీకి చైర్మన్‌గా బీసీ మంత్రులెవరూ కనిపించలేదా? ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరి పక్షాన ఉన్నారో అందరికీ తెలుసు' అని వ్యాఖ్యానించారు.

కులగణన నివేదిక ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి 46 శాతం బీసీలకు న్యాయం చేయాలని ఉంటే.. ముందు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి బదులు బీసీకి ఆ టికెట్ ఇవ్వాలని, అప్పుడే రేవంత్‌కి బీసీలపై ఉన్న చిత్తుశుద్ధి తేలుతుందని వ్యాఖ్యానించారు. బీసీల గురించి ఆయన చెప్పే మాటలు, నిమజమేనని నమ్మే అవకాశం ఉంటుందని రామకృష్ణయ్య స్పష్టం చేశారు.

# ఇంజనీరింగ్ విద్యలో నాణ్యతను పెంచండి

మొదటి పేజీ తరువాయి..
తెలియజేయాలని కోరారు. విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజనీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామని లోకేష్ అన్నారు.

### ఫీజు రీ యింబర్స్‌మెంట్ క్యాలండర్ ప్రకారం విడుదల చేయాలి

ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు మాట్లాడుతూ...ఫీజు రీ యింబర్స్‌మెంట్ క్యాలండర్ ప్రకారం విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులు గిట్టుబాటుగా లేవని, వాటిని సవరించాలని కోరారు. ఈ విషయంలో ముందస్తుగా కసరత్తు ప్రారంభించాలన్నారు. ఎంసెట్ షెడ్యూలును నిర్ణీత సమయం ప్రకారం విడుదల చేయాలని, ఎంసెట్ లో మూడు కౌన్సిలింగ్స్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో చదివిన విద్యార్థుల ప్లేస్ మెంట్స్ విషయంలో ప్రభుత్వం చొరవచూపాలని, ఇందుకోసం స్టేట్ లెవల్ జాబ్ మేళా తో సహా యూనివర్సిటీల్లో ఆయా కంపెనీలను రప్పించి జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు.

అటెండెన్స్ విషయంలో వెయిటేజి విధానాన్ని అమలుచేస్తే సత్ఫలితాలు ఉంటాయని సూచించారు. తద్వారా విద్యార్థుల్లో మోటివేషన్ వచ్చి హాజరుశాతం పెరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసర్చ్ (ఎన్ఐటిటిపిఆర్) ను పునరుద్ధరించాలని, వీలైతే మూడు చోట్ల ఈ కేంద్రాలను ఏర్పాటుచేసి అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేషనల్ క్రెడిట్ అండ్ క్వాలిటీ ఫ్రేమ్ వర్క్ (ఎన్ సిక్యుఎఫ్) కు లోబడి మైక్రో సర్టిఫికేషన్ ను అమలుచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజెస్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసిరెడ్డి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు, కోయ సుబ్బారావు (కిట్స్, గుంటూరు), జి.రాజలింగ్ (ఎల్ఐఎంటి, కృష్ణా), కె.రామ్మోహన్ రావు(ఎఎస్ఐపి, కృష్ణా), కెవి సుబ్బారెడ్డి (కెవిఎస్ఆర్, కర్నూలు), వి.జయచంద్రారెడ్డి (సీబీఐటీ, కడప), ఆర్.వెంకట్రావు (ఎన్ఆర్ఐ అకాడమీ, కృష్ణా), షేక్ కరీమ్ మొహిద్దీన్ (ఈశ్వర్, గుంటూరు), నన్నపనేని భాస్కర్ (ఎన్ విఆర్ సీఈటీ, గుంటూరు), ఎంవీ కోటేశ్వరరావు (నర్సరావుపేట ఇంజనీరింగ్ కాలేజి, గుంటూరు), మద్దిశెట్టి శ్రీధర్ (పేస్, ప్రకాశం), కేవీ సత్యనారాయణ (స్వర్ణాంధ్ర కాలేజెస్), సుజిత్ యలమంచిలి (సీఈఎస్, విశాఖపట్నం), ఎన్.శేషారెడ్డి (ఆదిత్య, తూర్పుగోదావరి), బోనం కృష్ణసతీష్ (బీవీసీ ఇనిస్టిట్యూషన్స్), ఎం.నరేంద్ర కృష్ణ (శశి ఇంజనీరింగ్ కాలేజి), ఎస్ఆర్ కె.నిషాంత్ వర్మ (ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కాలేజి), పర్చూరి కృష్ణారావు (ప్రగతి ఇంజనీరింగ్ కాలేజి), సతీష్ రెడ్డి (ఆదిత్య యూనివర్సిటీ), శశివర్మ (గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ), సుబ్బారావు (వాసవి ఇంజనీరింగ్ కాలేజి), తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# జగన్ తన పతనానికి పునాది వేసుకున్న రోజు

మొదటి పేజీ తరువాయి..
ఓట్లు కూడా వేశారు. ఆ విషయం వాళ్ళే గర్వంగా చెప్పుకుంటున్నారు కూడా. ఫలితం 151 నుండి 11 సీట్లకు దిగారు. వాళ్ళు నేరుగా అధికారం చేపట్టలేరు గానీ, అధికారంలోకి తీసుకు రాగలరు. అధికారం నుండి దించగలరు.

కాబట్టి ఉద్యోగులతో గేమ్స్ యమాడేంజర్. జగన్ ఓటమిని శాసించింది వారే మరి! అపాయింట్‌మెంట్ల విషయంలో లెక్కలేనితనం చూపించే పాలకులకు ఉద్యోగుల షాక్ ఒక గుణపాఠం.

# ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ

మొదటి పేజీ తరువాయి..
చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు.

కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి



వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్‌పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందన లో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్దిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు.

వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

### రసాయన ఎరువుల వాడకం, పురుగు మందుల వినియోగం తగ్గించాలి

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై సమీక్ష సందర్భంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్దతుల వైపు తీసుకువెళ్లాలని సిఎం సూచించారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి..వారిని ప్రోత్సహించాలన్నారు. ఏఏ పంటలకు ఎంత మొత్తంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు...వాటి ప్రభావం వంటి అంశాలపై సమాచారం సేకరించాలన్నారు.

మితిమిరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడడం వల్ల....క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని....ఇది ఎంతో ప్రమాదకరం అన్నారు. పురుగు మందులతో పాటు డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు.

తద్వారా తక్కువ ఎరువులు, పురుగు మందులతో సాగు సాధ్యం అవుతుందని సిఎం అన్నారు. ఈ విధానాల అమలుకు పంటలు, రైతులు, ప్రాంతాల వారీగా సమాచారం సేకరించి..వాటిని డాటా ఎనలటిక్స్ ద్వారా విశ్లేషించి రైతులకు సూచనలు చేయాలని సిఎం అన్నారు.

### ఉదయం 7 గంటలకు పింఛన్లు పంపిణీ మొదలు పెట్టండి

ఉదయం 5 గంటలకు, 6 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలు పెట్టాల్సిన అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు. ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలుపెట్టి...సాయంత్రం 6 లోగా పంపిణీ పూర్తి చేయాలని సూచించారు.

పింఛను పంపిణీ సక్రమంగా జరగాలన్నదే తన ఆలోచన అని....ఆ పేరుతో అనవసర నిబంధనలతో ఉద్యోగులను ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదని సిఎం అన్నారు. అయితే ఇదే సమయంలో ఇంటి వద్దనే పింఛను అనే విధానం పక్కాగా అమలు కావాలని సీఎం సూచించారు.

ఇంటి వద్ద కాకుండా....పొలంలోనో, ఆసుపత్రిలోనో, ఇతర ప్రాంతంలోనో పింఛను పంపిణీ చేసినట్లు తేలితే...వాటికి గల కారణాలను విశ్లేషించాలన్నారు. ప్రజల నుంచి అభ్యంతరం లేనంత వరకు ఇలాంటి చోట్ల వెసులుబాటు కల్పించాలని సిఎం అన్నారు. అయితే పింఛను పంపిణీ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు...లబ్ధిదారులతో గౌరవంగా, సౌకర్యవంతంగా వ్యవహరించాలని సూచించారు.

# పోటీ పడదాం..అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం

మొదటిపేజీ తరువాయి..
వలన లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావడంతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాం. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. పాఠశాల విద్యలో సంస్కరణలపై మేం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే ముందుకు వెళ్తున్నాం. నేను ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. వైసీపీ పాలనలో గందరగోళంగా మారిన విద్యావ్యవస్థను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం. మేం చేయాలనే తపనతో ఉన్నాం. విద్యరంగంలో ప్రైవేటు, ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అందరం కలిసి విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దాం. యువగళం పాదయాత్ర సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం నా దృష్టికి వచ్చాయి. పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం. ప్రైవేటు స్కూల్స్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు.

### ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలని కోరారు. క్యాంపస్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంతో పాటు ఫైర్ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ ఎన్వోసీ, శానిటేషన్ సర్టిఫికెట్ మంజూరును సులభతరం చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్లకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడంతో పాటు అర్హత లేని ఉపాధ్యాయులకు డీఎల్ ఈడీ చేయడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో రెండేళ్ల పాటు ప్రైవేటు స్కూల్ బస్సులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటి కాలపరిమితి రెండేళ్లు పెంచాలని కోరారు. రాష్ట్రంలో తెలుగు మీడియం ప్రైవేటు పాఠశాలలు 150 వరకు ఉన్నాయని, వాటిని ఇంగ్లీషు మీడియంగా కన్వర్షన్ చేయాలని అభ్యర్థించారు. బడ్జెట్ స్కూల్స్ కు రుణ సదుపాయం కల్పించాలి. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు అందజేయాలి. ప్రైవేటు స్కూల్స్ ను కేటగిరైజ్ చేసే అంశాలన్ని పరిశీలించాలని సూచించారు. ప్రేవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి క్రీడల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలి. పదో తరగతిలో తిరిగి గ్రేడింగ్ సిస్టమ్ ను తీసుకురావాలి. ఓపెన్ స్కూల్స్ కు కూడా గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలి. ముంపు మండలాల్లో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. స్కూల్ బస్సుల విషయంలో పన్నుల భారాన్ని తగ్గించాలని కోరారు. ఆయా అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వేపాడ చిరంజీవితో పాటు వివిధ ప్రైవేటు స్కూల్స్ అసిసోయేషన్ ప్రతినిధులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
03
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 04, ఫిబ్రవరి 2025

# రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో అరాచకాలు

- తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో కూటమి అరాచకం
- వైయస్సార్‌సీపీ కార్పొరేటర్లకు బెదిరింపులు. వారిపై దాడి
- మెజారిటీ లేకున్నా డిప్యూటీ మేయర్ పీఠంపై టీడీపీ కన్ను
- అధికార పార్టీకి అనుకూలంగా పని చేస్తున్న అధికారి
- పోలీసుల సమక్షంలోనే కార్పొరేటర్లపై దాడులు
- బస్సును ధ్వంసం చేసి తీసుకెళ్తుంటే చోద్యం చూశారు
- హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్
- వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి:** డిప్యూటీ మేయర్ ఉప ఎన్నికల్లో కూటమికి మెజారిటీ లేని కారణంగా, వారు గైర్హాజర్ వ్యూహంతో ఎన్నిక వాయిదా పడేలా చేశారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. కార్పొరేషన్‌లో ఒక పదవి కోసం సీఎం చంద్రబాబు, ఇంత నీచంగా వ్యవహరించాలా? అని ఆయన నిలదీశారు. అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు, ప్రలోభాలకు గురి చేసినా తమ కార్పొరేటర్లు 23 మంది ధైర్యంగా నిలబడ్డారని చెప్పారు. తిరుపతి మేయర్ శిరీష, ఎంపీ గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్సీపీ కార్పొరేటర్లతో కలిసి భూమన కరుణాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఎన్నికల అధికారిగా ఉన్న జాయింట్ కలెక్టర్ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారని ప్రెస్‌మీట్‌లో ఆధారాలతో సహా భూమన చూపారు. అనైతిక ఎన్నికల ప్రక్రియపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక తేదీ ప్రకటించిన తర్వాత జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో గత ఐదు రోజులుగా తిరుపతిలో టీడీపీ రాజకీయ వికృత క్రీడ మొదలైంది. మా పార్టీ డిప్యూటీ మేయర్ అభ్యర్థి శేఖర్‌రెడ్డి ఆస్తుల ధ్వంసంతో మొదలుపెట్టి.. మా పార్టీ కార్పొరేటర్లు అమర్నాథ్‌రెడ్డి, ఉమ, అజయ్‌కుమార్‌కు చెందిన ఆస్తులు ధ్వంసానికి పాల్పడ్డారు. ఇంకా డిప్యూటీ మేయర్ అభ్యర్థిని బెదిరించి లొంగ దీసుకున్నారు.

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాజకీయ అరాచక శక్తి అని టీడీపీ అనుకూల మీడియాలోనే పెద్ద ఎత్తున కథనాలు ప్రచురితం అయ్యాయి. అలాంటి అనగాని సత్యప్రసాద్‌ను వెనకేసుకొచ్చేలా తిరుపతి ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడు. ఎన్నికలకో పార్టీ మారే నిబద్ధత లేని వ్యక్తి కాబట్టే ఈయనకు ఎన్నికల గొప్పతనం తెలియదు.

టీడీపీకి అనుకూలంగా ఓటేసినా, లేదా ఎన్నికలకు గైర్హాజర్ అయినా ఒక్కో కార్పొరేటర్‌కు రూ.50 లక్షలు ఇస్తామని ప్రలోభ పెడుతున్నారు. వారి ప్రలోభాలకు లొంగని కార్పొరేటర్ల ఆస్తులు ధ్వంసం చేస్తామని బెదిరిస్తున్నారు. వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు చిత్తూరులోని ఒక రిసార్టులో ఉంటే ఆదివారం అర్ధరాత్రి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కుమారుడు మదన్ ఆధ్వర్యంలో, కొంతమంది రౌడీల గుంపు ప్రతి రూమ్‌కి వెళ్లి మహిళలు అని కూడా చూడకుండా అమానవీయంగా, అవమానకరంగా ప్రవర్తించారు.

ఇక ఈరోజు (సోమవారం) మా పార్టీ ఎంపీ గురుమూర్తి, మేయర్ శిరీష ఆధ్వర్యంలో మా పార్టీ కార్పొరేటర్లు ఎన్నికల్లో పాల్గొనేందుకు బస్సులో వెళ్తుండగా మార్గమధ్యంలోనే టీడీపీ గూండాలు బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. అన్నా రామచంద్రుడు అనే రౌడీ నాయకత్వంలో అతని అనుచరుడు శంకర్ మరి కొందరు రౌడీలతో వచ్చి దాడి చేశారు. వెంకటేష్ తోపాటు మరో నలుగురు కార్పొరేటర్లను కొట్టి బలవంతంగా లాక్కుని వెళ్లారు.

.. (అంటూ బస్సు అద్దాలు ధ్వంసం చేస్తున్న టీడీపీ నాయకుడు శంకర్ యాదవ్ ఫొటోలు చూపారు).

రిటర్నింగ్ ఆఫీసర్‌గా ఉన్న జాయింట్ కలెక్టర్ ఎన్నికల హాల్లోకి



టీడీపీ నాయకుడు నరసింహయాదవ్‌ను పంపారు.. (అంటూ ఆ ఫోటోలు కూడా భూమన చూపారు).

దీనిపై తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు ఫోన్ చేసి చెబితే ఆయనకు ఎన్నికల కమిషనే అనుమతిచ్చింది చెప్పడం చూస్తుంటే.. ఎన్నికల నిర్వహణ ఎంత లోపభూయిష్టంగా జరిగిందో తెలుస్తోంది. ఎన్నికల అధికారిగా ఉన్న శుభం బన్సల్‌కి నిబంధనలు తెలియవా? కావాలనే టీడీపీకి అనుకూలంగా వ్యవహరించారని ఎస్పీ వివరణను బట్టే తెలుస్తోంది. మా పార్టీకి చెందిన 45వ వార్డు కార్పొరేటర్ అనీశ్, 50వ వార్డు కార్పొరేటర్ బోకం అనిల్, 16వ వార్డు కార్పొరేటర్ మోహన్‌కృష్ణ యాదవ్, 5వ వార్డు కార్పొరేటర్ అమర్నాథ్‌రెడ్డిని టీడీపీ గుండాలు అపహరించారు. వారు ఎక్కడున్నారో కుటుంబ సభ్యులకు కూడా తెలియని పరిస్థితి. ఎన్నికల కమిషన్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలి.

దాదాపు 200 మంది పోలీసుల సమక్షంలో పోలీసులందరూ చూస్తుండగానే మా కార్పొరేటర్లను కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. మా కార్పొరేటర్లను దారుణంగా కొట్టి లాక్కెళుతున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేస్తే, సామాన్య విషయం అయినట్టు ఆయన చాలా సావధానంగా చూస్తానని బదులిచ్చారు. కిడ్నాప్‌నకు గురైన నలుగురు కార్పొరేటర్లను వెతికి పట్టుకోవాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీపైనే ఉంది.

ఆఖరుకి టీడీపీకి మెజారిటీ లేక ఈరోజు ఎన్నిక వాయిదా పడింది. తిరుపతి పవిత్రత గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్.. జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కుమారుడు మదన్ దౌర్జన్యాలు, గుండాగిరీ గురించి పట్టించుకోరా?. అన్నా రామచంద్రయ్య అనే టీడీపీ నాయకుడు మా పార్టీ కార్పొరేటర్ రాజమ్మ ఇంటికి వెళ్లి అక్కడే ఉన్న మేయర్ శిరీషను అసభ్యంగా మాట్లాడటమే కాకుండా సీసీ నచికేతన్ అనే వ్యక్తిపై తీవ్రంగా దాడి చేశాడు. అయినా పవన్‌కళ్యాణ్ ఏ మాత్రం స్పందించడం లేదు. ఇది అత్యంత హేయం.

### హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్

కార్పొరేటర్ల ఆచూకీపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ మూవ్ చేయడం జరిగింది. అలాగే ఈ ఎన్నికలను పూర్తిగా వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నామని భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# చంద్రబాబుకు థ్యాంక్స్!

- ఢిల్లీలో బీజేపీని గెలిపించాలని సీఎం కోరారు...
- ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి

**న్యూఢిల్లీ:** బిజీ షెడ్యూల్ లో కూడా సమయం ఇచ్చి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు. ఆయన ఆదేశాల మేరకు టీడీపీ ఎంపీలు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ ఎంపీలు, నేతలు ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీ అభివృద్ధి చెందాలి అంటే బీజేపీకి ఓటేయాలని చంద్రబాబు నిన్న సభలో కోరారని బీజేపీ ఏపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ప్రజలు గత రెండు ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇచ్చామని, కానీ మోసపోయామని చెప్పారు. ఆప్ చెప్పిన హామీలు అమలు చేయలేక వైఫల్యం చెంది, కేంద్రంలో ఉన్న బీజేపీ మీద విమర్శలు చేస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో ఇక ముగిసిన అధ్యాయమని ఆయన వ్యాఖ్యానించారు.

ఇదిలావుండగా, ఢిల్లీలో బీజేపీ కోసం ప్రచారం చేసేందుకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడును విష్ణువర్ధన్ రెడ్డి ఆయన అధికారిక నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబునాయుడు ఆదివారం సాయంత్రం జరిగిన ఎన్నికల సభపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.

కాగా, ఏపీ బీజేపీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో తెలుగు ఓటర్ల కోసం జాతీయ పార్టీ ఆదేశాల మేరకు గత రెండు వారాలుగా సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రచారాన్ని సమన్వయం చేస్తున్నారు. ఈ అంశంపైనా చంద్రబాబు మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ పార్లమెంటు సభ్యులు అందరిని ఢిల్లీ ఎన్నికల్లో పనిచేసేందుకు పంపడమే కాకుండా వారు సైతం జాతీయ పార్టీ ఆహ్వానాన్ని గౌరవించి బీజేపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు విష్ణువర్ధన్ రెడ్డి చంద్రబాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



తెలుగు ప్రజల ఐక్యతను ప్రతిబింబించడమే కాకుండా ఢిల్లీలో తెలుగు సమాజానికి ప్రగతిపరమైన రాజకీయ శక్తులకు మద్దతు ఇవ్వడానికి మంచి అవకాశంగా ఉంటుందని చంద్రబాబు ఢిల్లీలో ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ, తెలుగుదేశం పార్టీలు ఆంధ్ర అభివృద్ధిలో నేడు భాగస్వాములుగా ముందుకు సాగుతున్నాయని, అదే తరహాలో ఢిల్లీకి నరేంద్రమోదీ సహకారం అవసరం ఉందన్నారు. అందుకే ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు అవసరం కీలకమని చంద్రబాబు ఢిల్లీ ఓటర్లకు సందేశం ఇచ్చారు. ఎన్డీయేలో కీలకమైన భాగస్వామి పార్టీగా తెలుగుదేశం ఢిల్లీ ఎన్నికలలో పాల్గొనడం కచ్చితంగా బీజేపి గెలుపునకు దోహదపడుతుందని ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజలు బీజేపీకే అవకాశం ఇస్తారని.. ఆ వాతావరణం కనిపిస్తోందని చంద్రబాబు విశ్లేషించారు.

# తొక్కిసలాట బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల సాయం

- టీటీడీ చెక్కు అందించిన ఎమ్మెల్యే రాజు

**అనంతపురం, మహానాడు:** వైకుంఠద్వార దర్శనం టిక్కెట్ల కౌంటర్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో తీవ్రగాయాలపాలైన బాధితురాలికి మడకశిర శాసన సభ్యుడు, టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు ఆర్థికసాయాన్ని టీటీడీ తరపున అందించారు. అనంతపురంలోని తన నివాసంలో బాధితురాలు కర్నాటక రాష్ట్రం, బళ్లారికి చెందిన దుర్గమ్మకు ఎం.ఎస్.రాజు టీటీడీ తరపున రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు ద్వారా అందించారు. తమను ఆదుకున్న ఏపీ ప్రభుత్వానికి, టీటీడీ పాలక మండలి బోర్డుకి దుర్గమ్మ , కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పాల్గొన్నారు.







# ఏపీకి అంబులెన్సులు ఇచ్చిన 'సూద్ చారిటీ ఫౌండేషన్'

**అమరావతి:** ఆరోగ్యం-సామాజిక సంక్షేమం విషయంలో సేవలు అందించే 'సూద్ చారిటీ ఫౌండేషన్'... రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణ కోసం నాలుగు అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు.

అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా అంబులెన్సులు ఇచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను





కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాము అందించిన అంబులెన్సులతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కులగణన సర్వే రిపోర్టులను చెత్తబుట్టలో వేస్తాం

- కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడక
- 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారు
- లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర
- 5న బీసీ సంఘాలు, మేధావులతో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్:** కులగణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉంది. బీసీ లెక్కలను తక్కువ చేసి.. అగ్ర కులాల జనాభా ను ఎక్కువ చేసి చూపించడం. ఇది బీసీ లను అవమానించడమే. 2014 లో బీసీ లు 51 శాతం ఉంటే 2014 లో 46 శాతం ఉంటాడా?

కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసింది. ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వం. 2014 నుంచి 2024 వరకు 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర. బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదు.

బీసీ సబ్ కమిటీకి బట్టి,పొన్నం ఉండాలి కానీ ఉత్తమ్ ఎలా ఉంటాడు సమగ్ర కుల సర్వే రిపోర్ట్ ను ప్రజల ముందు బయట పెట్టాలి. రేపు రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే రిపోర్ట్ లను చెత్తబుట్టలో వేస్తాం. ఈ నెల 5 న బీసీ సంఘాలు,మేధావులతో భవిష్యత్ కార్యాచరణ పై నిర్ణయం తీసుకుంటాం. మళ్ళీ బీహార్ తరహా లో రెండో సారి కుల గణన సర్వే చేయాలి. బీసీ కుల గణన సర్వే పై ప్రభుత్వం పున సమీక్ష చేయాలి. అలా చేయకుంటే కాంగ్రెస్‌కు ఇవే చివరి ఎన్నికలు.

# పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

- లోక్‌సభలో గందరగోళం
- కుంభ మేళా తొక్కిసలాట ఘటనపై చర్చించాలని విపక్ష పార్టీల ఎంపీలు పట్టు



**ఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి.. సమావేశాల్లో భాగంగా శనివారం పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. బడ్జెట్ సమర్పించిన అనంతరం ఉభయ సభలు ఇవాళ్టికి వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయ సభలు తిరిగి ప్రారంభ మయ్యాయి. సమావేశాలు ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా లోక్‌సభలో గందరగోళం నెలకొంది.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ మేళాలో ఇటీవలే తొక్కిసలాట ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై చర్చించాలని విపక్ష పార్టీల ఎంపీలు పట్టు బట్టాయి. వెల్ లోకి వచ్చిన విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. దీంతో, సభలో గందరగోళం నెలకొంది.

మృతుల జాబితాను విడుదల చేయాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని యోగి సర్కార్‌పై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మరణాలను ధృవీకరించడంపై సందేహం వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య మరింత ఎక్కువ గానే ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. సభలో ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభను సజావుగా నడిపేందుకు ప్రతిపక్షాలు ఇష్ట పడటం లేదంటూ మండిపడ్డారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు తిరిగి ఎన్నిక

**నెల్లూరు:** నెల్లూరులో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) 27వ రాష్ట్ర మహాసభలో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ క్రమంలో 49మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 15మందితో నూతన కార్యదర్శి వర్గాన్ని ఈ కమిటీ ఎన్నుకుంది.

### రాష్ట్ర కమిటీ సభ్యులు వీరే :

వి. శ్రీనివాసరావు, వై. వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబురావు, కె. ప్రభాకరరెడ్డి, డి.రమాదేవి, బి.తులసీదాస్, వి.వెంకటేశ్వర్లు, కె. లోకనాధం, కిల్లో సురేంద్ర, కె.సుబ్బరావమ్మ, వి.రాంభూపాల్, వి.ఉమామహేశ్వరరావు, వి. కృష్ణయ్య, దడాల సుబ్బారావు, జె. జయరాం, కె. ధనలక్ష్మి, ఎ.వి.నాగేశ్వరరావు, ఆంద్ర మాల్యాద్రి, యం. సూర్యారావు,

వై. అచ్యుతరావు, లక్ష్మణరావు, కె. హరికిషోర్, ప్రసాద్, కె. ఉమామహేశ్వరరావు, కె. శ్రీదేవి, యం.జగ్గునాయుడు, పి. అప్పలనర్స,

బి. బలరాం, ఎ రవి, వై. నర్సింహారావు, డి.వి కృష్ణ, డి. కాశీనాథ్, జి. విజయ్ కుమార్, మూలం రమేష్, డి. గౌస్ దేశాయ్, పి. నిర్మల,

టి. రమేష్ కుమార్. కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా మంతెన సీతారాం ఎన్నికైయ్యారు. ఆయన రాష్ట్ర కమిటీకి ఎక్స్‌అఫిషియో సభ్యులుగా హాజరౌతారు. యం. భాస్కరయ్య – రాష్ట్ర కేంద్రం, ఎ. అశోక్ – రాష్ట్ర కేంద్రం, బి కిరణ్ (ఎఎస్ఆర్ రంపచోడవరం), వి. సావిత్రి – అనంతపురం,కె. గంగునాయుడు – పార్వతీపురం మన్యం, బి. పద్మ – విశాఖపట్నం,జి. కోటేశ్వరరావు – అనకాపల్లి, జెఎన్ వి గోపాలన్ – పశ్చిమ గోదావరి జిల్లా,మొడియం నాగమణి – ఏలూరు, వై. నేతాజీ –



గుంటూరు, ఎస్.కె మాబూ – ప్రకాశం, ఒ. నల్లప్ప– అనంతపురం, కో ఆప్షన్ (నెల్లూరు).

గత మహాసభలో ఆహ్వానితులుగా ఉన్న ఎ. అశోక్ (రాష్ట్ర కేంద్రం), బి కిరణ్ (ఎఎస్ఆర్ రంపచోడవరం), వి. సావిత్రి (అనంతపురం), కె. గంగునాయుడు (పార్వతీపురం మన్యం) పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఈ మహాసభ ఎన్నుకుంది. వీరిలో ఎ.వి.నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా), బి బలరాం(పశ్చిమ గోదావరి జిల్లా)లను కొత్తగా కార్యదర్శి వర్గానికి ఎన్నుకున్నారు.

కంట్రోల్ కమిషన్ : మంతెన సీతారాం (రాష్ట్ర కేంద్రం), వి లక్ష్మి – విజయనగరం, ఎస్ వెంకటేష్ – (రాష్ట్ర కేంద్రం,) బి గంగారావు – విశాఖపట్నం, లోత రామారావు – (ఎఎస్ఆర్ రంపచోడవరం)

# మున్సిపల్ ఉప ఎన్నికల నిర్వహణలో ఎస్ఈసీ విఫలం

- వైయస్సార్‌సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ధ్వజం



**తాడేపల్లి:** రాష్ట్రంలో జరుగుతున్న 10 మున్సిపల్ ఉప ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఘోరంగా విఫలమైందని వైయస్సార్‌సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ఆక్షేపించారు. హిందూపూర్ మున్సిపాలిటీలో వైయస్సార్‌సీపీకి 30 మంది సభ్యుల బలమున్నా, 6గురు మాత్రమే ఉన్న టీడీపీ చైర్మన్ పీఠం కైవసం చేసుకోవడం చూస్తే ప్రజాస్వామ్య విలువలు ఈ స్థాయిలో పతనమ య్యాయో అర్థం అవుతుందని ఆయన తెలిపారు.

సీఎం చంద్రబాబు ఆదేశాలతో కూటమి నాయకులు వైఎస్సార్సీపీ సభ్యుల ఆస్తులను ధ్వంసం చేసి బెదిరింపులకు దిగడం, కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేయడం ద్వారా అరాచకాలు సృష్టిస్తున్నా, పోలీసులు మాత్రం చేష్టలుడిగి చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుపతిలో బీసీ మహిళ అయిన మేయర్ శిరీషపై, దళిత ఎంపీ గురుమూర్తిపై దాడులు చేయడం హేయమన్నారు. రాజకీయ జీవిత చరమాంకంలో ఉన్న చంద్రబాబు, ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కి వైయస్సార్‌సీపీ నుంచి గెలిచిన సభ్యులను బెదిరించి లాక్కోవడం కక్కిన కూటికి ఆశపడటమేనని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లో కనకారావు దుయ్యబట్టారు. హిందూపూర్ మున్సిపాలిటీలో వైయస్సార్ సీపీకి 30 మంది కౌన్సిలర్ల బలం ఉన్నా, ఛైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించడం చూస్తుంటే ఎన్నికల కమిషన్ విఫలమైందని చెప్పడానికి ఇంతకన్నా ఆధారం మరోటి అవసరం లేదు. హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేసి, మా పార్టీ తరఫున ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కౌన్సిలర్లను బెదిరించి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు.

ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఘోరంగా విఫలమైంది. పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లను బెదిరిస్తున్నా, కిడ్నాప్ చేస్తున్నా, వారిపై దాడులు చేస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, ఫిబ్రవరి 2025 ||



# బుచ్చి వైస్ చైర్మన్లు టీడీపీ వశం

- కింగ్ మేకర్‌గా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- వైస్ చైర్మన్లుగా యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్
- ఇది చంద్రబాబు సంక్షేమ పాలన విజయం
- పదవులు రాని వారు నిరుత్సాహ పడొద్దు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డి పాళెం:** ఉత్కంఠభరితంగా మారిన బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీ వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎనిమిది వార్డు కౌన్సిలర్ పఠాన్ నస్రీన్ ఖాన్, 9 వ వార్డు కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్ రెడ్డి వైస్ చైర్మన్లుగా ఎన్నికయ్యారు.

మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉన్న బుచ్చి నగర పంచాయతీలో టీడీపీ బలపరిచిన పఠాన్ నస్రీన్ ఖాన్, యరటపల్లి శివకుమార్ రెడ్డి వైసిపి వైస్ చైర్మన్ అభ్యర్థులు కందుకూరు యానాది రెడ్డి, ప్రమీలమ్మలపై 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిచారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ఎల్ శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే

ప్రశాంతి రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యురాలి హెూదాలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ బుచ్చి నగర పంచాయతీలో వైస్ చైర్మన్ల గెలుపును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజయంగా అభివర్ణించారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్న చంద్రబాబు జనరంజక పాలనకు ఆకర్షితులై బుచ్చి వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం



పార్టీ వైపు అడుగులేశారన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపాలని గెలుపొందిన వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే ప్రశాంతి దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, తెలుగుదేశం నాయకులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, యర్రంరెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, అడపాల అనీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ

- రాష్ట్రంలో మున్సిపల్ ఉప ఎన్నికలను తక్షణం వాయిదా వేయాలి
- ఎన్నికల కమిషన్ తక్షణం స్పందించాలి
- రాష్ట్రం అంతటా మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలు
- అన్నిచోట్లా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు
- పవిత్రమైన తిరుపతి ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా టీడీపీ నేతలు దాడులు
- తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**తాడేపల్లి:** అప్రజాస్వామికంగా జరుగుతున్న మున్సిపల్ ఉప ఎన్నికలను తక్షణం వాయిదా వేయాలని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, వైయస్ చైర్మన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలపై ఎన్నికల కమిషన్ తక్షణం స్పందించాలని కోరారు. దాడులు, కిడ్నాప్ లు, అరాచకాలకు తెలుగుదేశం పార్టీ తెగబడుతున్న నేపథ్యంలో ప్రజాస్వామికంగా ఎన్నికలు సాధ్యమని ప్రశ్నించారు.

ప్రజల ద్వారా ఫ్యాన్ గుర్తుపై గెలిచిన వైయస్ఆర్ సీపీ కార్పోరేటర్లు, కౌన్సిలర్లను తెలుగుదేశం పార్టీ ప్లాన్ – ఏ కింద ప్రలోభపెడుతున్నారు. వారు స్పందించకపోతే ప్లాన్–బీ కింద భయపెడుతున్నారు. అయినా ఫలితం లేకపోతే ప్లాన్ – సీ కింద దాడులు, కిడ్నాప్ లకు తెగబడ్డారు.

నాలుగు సార్లు సీఎంగా అనుభవం ఉందని, నలభై ఏళ్ళ రాజకీయ చరిత్ర ఉన్న చంద్రబాబు ఇదేనా ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువ, గౌరవం? తిరుపతి కార్పొరేషన్‌లో సైకిల్ గుర్తుపై తెలుగుదేశం పార్టీ తరుపున గెలిచింది కేవలం ఒక్క కార్పోటర్ మాత్రమే. మిగిలిన అన్ని స్థానాల్లోనూ ఫ్యాన్ గుర్తుపై వైయస్ఆర్ సీపీ కార్పోరేటర్లు గెలుపొందారు. నిన్నటి వరకు వైయస్ చైర్మన్ పదవి కోసం మా పార్టీకి చెందిన కార్పోరేటర్లను ప్రలోభపెట్టారు, భయపెట్టారు.

చివరికి డిప్యూటీ చైర్మన్ పదవికి పోటీ చేస్తున్న శేఖర్ రెడ్డి ఇంటిపై బుల్ డోజర్ తో దాడి చేయించారు. అయినా కూడా వైయస్ఆర్ సీపీ కార్పోరేట్లరు పార్టీపైన, పార్టీ అధినేత వైయస్ జగన్ నాయకత్వంపైన అచంచల విశ్వాసంతో పార్టీకి అనుకూలంగా ఓటు వేసేందుకు వాహనంలో వెడుతుంటే, తిరుపతిలో ఆ వాహనంపై కిరాతకంగా తెలుగుదేశం వారు దాడి చేశారు. నిన్న సాయంత్రం హిందూపూర్ లో వైయస్ఆర్ సీపీ కార్పోరేటర్లను ఎత్తుకుపోయారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలోని వ్యవస్థలపై నమ్మకం లేక నిన్న ఎన్నికల కమిషన్ ను కలిసి వినతిపత్రం సమర్పించాం. రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోంది, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి, వైయస్ఆర్ సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు రక్షణ లేకుండా పోయింది.

పోలీసులు కేవలం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అని వివరించాం. ఈ పరిస్థితుల్లో ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికలు జరిగేలా చూడాలని పార్టీ పరంగా విజ్ఞప్తి చేశాం. అయినా కూడా రాష్ట్రంలో ఎక్కడా వైయస్ఆర్ సీపీ కార్పోరేటర్లు, కౌన్సిలర్లకు రక్షణ లేకుండా పోయింది.


తిరుపతిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న అరాచకాలను ప్రపంచం అంతా చూస్తోంది. ఆనాడు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కాన్వాయ్ పై రాళ్ళు రువ్వించారు. మరోసారి అధికారంలోకి రాగానే తిరుపతి లడ్డూలో కల్తీ అంటూ స్వామివారి పవిత్రతనే దెబ్బతీసేలా చేసిన దుశ్చర్యను ప్రజలు అంతా గమనించారు.

తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ ఎన్నిక కోసం ఏకంగా ప్రజాప్రతినిధుల వాహనంపై నడిరోడ్డుపై దాడి చేసి తిరుపతిలో శాంతిభద్రతలు లేవని ప్రపంచానికి చాటుతున్నారు. పవిత్ర క్షేత్రం కనీస మెజారిటీ కూడా లేకుండా డిప్యూటీ చైర్మన్ ఎన్నికల్లో ఎలా గెలవగలరు?

తెలుగుదేశం పార్టీ తిరుపతి శ్రీవారి సన్నిధిలో చేస్తున్న అరాచకాలకు, అఘాయిత్యాలకు చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. 'ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంది, సంఖ్యాబలం లేనిచోట్ల మేం పోటీ చేయమూ' అని చంద్రబాబు గతంలో పెద్దపెద్ద మాటలు చెప్పారు.

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో మీకు సంఖ్యాబలం ఎక్కడ ఉంది? అయినా కూడా అధికార దుర్వినియోగంతో ఎన్నికలను అపహాస్యం చేసేలా ఎందుకు పోటీ చేస్తున్నారు?

గతంలో మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని చోట్లా విజయం సాధించాం. ఒక్క తాడిపత్రిలో గెలవలేకపోయాం. అప్పుడు అధికారంలో ఉన్నాకూడా మేం ఎక్కడా తాడిపత్రిలో దొడ్డిదోవలో గెలుపుకోసం ప్రయత్నించలేదు. ఎక్కడా అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. తెలుగుదేశం పార్టీ గెలుపును గౌరవించాం.



- ద్వారపూడిలో నిర్మాణం
- ఈనెల 26న ప్రారంభం

## తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద

# "ఆదియోగి" విగ్రహం

**కోయంబత్తూరు:** ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహాన్ని నిర్మించారు. 60 అడుగుల ఎత్తు 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చి దిద్దుతారు. మహాశివరాత్రి రోజున(ఈనెల 26) ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు.

తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో 112 అడుగుల ఎత్తు 82 అడుగుల వెడల్పుతో నిర్మించిన విగ్రహం భక్తుల ఆదరణ విశేషంగా పొందుతుంది.ఆ విగ్రహం రూపంలోనే ద్వారపూడిలో బిక్క వోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. పూర్తిగా సిమెంట్‌తో సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు. ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి.

భక్తుల ఆదరాభిమానాలు పొందుతున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.మండపేట మండలంకు చెందిన ఈ ద్వారపూడి రాజమహేంద్రవరంకు సుమారు 20 కిలోమీటర్లు, అనపర్తికి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుంది.

# తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేర కవచ్ ఏర్పాటు

- సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



**ఢిల్లీ:** సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని తెలిపారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకు వస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు.



## వసంత పంచమి వేళ ప్రయాగ్‌రాజ్‌కు

# పోటెత్తిన భక్తులు

- పూల వర్షం కురిపించిన అధికారులు

**ప్రయాగ్‌రాజ్:** ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళ భక్తజన సంద్రమైంది. వసంత పంచమి సందర్భంగా త్రివేణీ సంగమంలో అమృత స్నానాలకు భక్తులు పోటెత్తారు. చివరి అమృత్ స్నానాన్ని ఆచరించేందుకు నాగ సాధవులు, స్వామీజీలు, అఖాడాలు భారీగా తరలి వచ్చారు. సోమవారం తెల్లవారుజాము నుంచే చలిని సైతం లెక్క చేయకుండా పుణ్య స్నానాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారిపై నిర్వాహకులు హెలికాప్టర్ల ద్వారా పూల వర్షం కురిపించారు.

మరోవైపు, ఉదయం 8 గంటల వరకూ దాదాపు 63 లక్షల మందికి పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ తెలిపింది. వసంత పంచమిని పురస్కరించుకుని 4 నుంచి 6 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. ఈ క్రమంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. మౌని అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాట ఘటన దృష్ట్యా ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది.

మూడంచెల భద్రత నడుమ భక్తులు అమృత స్నానాలు చేస్తున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ఘాట్ల వద్ద సింగల్ లైన్‌లో పంపిస్తున్నారు. అదే విధంగా ప్రయాగ్‌రాజ్ లోపలికి కార్లను అనుమతించడం లేదు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం 84 పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 54 అతి జన సాంద్రత నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేశారు..

# కులగణన ఎందుకు చేయడం లేదు?

- తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం
- విపక్ష నేత రాహుల్ గాంధీ

**ఢిల్లీ:** దేశంలో కులగణన ఎందుకు చేయడం లేదని విపక్ష నేత రాహుల్ గాంధీఎన్డీయే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. తెలంగాణలో 90 శాతం మంది



వెనుకబడిన వాళ్లేనని తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సందర్భంగాప్రసంగించారు.

రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలు ప్రతి సంవత్సరం ఒకేలా ఉంటున్నాయని విమర్శించారు. మేకిన్ ఇండియా పథకం ఉద్దేశం మంచిదేనని, కానీ ఇప్పటిదాకా ఆ పథకంతో ఒరిగిందేమీలేదని వ్యాఖ్యానించారు. మేకిన్ ఇండియా ఆచరణలో ప్రధాని నరేంద్ర మోదీ విఫలమయ్యారని రాహుల్ గాంధీ అన్నారు.

ఉత్పత్తుల పెంపుపై భారత్ దృష్టి సారించాలని సూచించారు. సాఫ్ట్‌వేర్ విప్లవం గేమ్ చేంజర్‌లా నిలుస్తుందని రాహుల్ అభిప్రాయపడ్డారు. చాలా సంస్థలు ఉత్పాదనలు పెంచడానికి ప్రయత్నించాయని, కానీ తయారీ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం మొత్తం ఉత్పత్తులను చైనాకు అప్పగించామని అన్నారు.

# అభివృద్ధి ఫలాలతో.. సంక్షేమ రాజ్యం

ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా అప్పుచేసైనా ప్రజాకర్షక పథకాలు అమలుచేసి అభివృద్ధిని, ప్రజాస్వామ్య పాలనను పూర్తిగా విస్మరిస్తే ఫలితం ఎంత దారుణంగా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితి తెలియచేస్తోంది.

కాగ్, ఆర్బీఐతో పాటు వివిధ మార్గాల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా రాష్ట్రాల ఆర్థిక స్థితి గతులను విశ్లేషించి ఇటీవల నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ఆరోగ్యం 2022–23 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని 18 పెద్ద రాష్ట్రాలలో 17వ స్థానంలో నిలచింది.

అప్పులతో పాటు వడ్డీ చెల్లింపులు పెరగడం రాష్ట్రానికి ప్రధాన ఆర్థిక సమస్యగా మారిందని, 2022–23 లో చేసిన అప్పుల్లో 4.4 శాతం మాత్రమే మూలధన వ్యయానికి ఖర్చు చేశారని, మొత్తం వ్యయంలో రాష్ట్ర మూలధన వ్యయం 3.5 శాతానికే పరిమితం అయ్యిందని, ప్రభుత్వ అప్పులు 2018–19 నుంచి 2022–23 మధ్యన సగటున 16.5 శాతం మేర వృద్ధి చెందాయని, అదే సమయంలో వడ్డీ చెల్లింపులు ఏటా సగటున (సిఎజిఆర్) 10 శాతం మేర పెరిగాయని ఈ నివేదిక స్పష్టం చేసింది.

ఏపీలో 55.28 శాతం ఓట్లు సాధించి 164 అసెంబ్లీ స్థానాలు గెలుపొందిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాల్సి ఉంది. కానీ వాస్తవానికి గత ప్రభుత్వ ఆర్థిక అస్తవ్యస్త విధానాల వలన అప్పులు పెరిగిపోయి వాటిని చెల్లించలేని స్థితికి రాష్ట్ర ఆర్థిక స్థాయి దిగజారిందని విశ్లేషిస్తూ "రుణ సామర్థ్యం" అంశంలో నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ కు సున్నా మార్కులు ఇచ్చింది.

ఆర్థికంగా గడ్డు పరిస్థితిని గ్రహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరికొత్త ప్రణాళికలను రూపొందించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపడం ద్వారా పెంచుకున్న ఆదాయంతో సంక్షేమ కార్యక్రమాలను సజావుగా అమలు చేయగలమని భావించి అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాల అమలుకోసం చేస్తున్న భగీరథ ప్రయత్నం ప్రధాని మోడీ సానుకూలత వలన సాకారం అవుతోంది.

రాష్ట్రానికి జీవనాడి పోలవరం రెండవ డిపిఆర్ (రూ.30,436 కోట్ల)ను కేంద్రం ఆమోదించింది. అదనంగా ఆమోదం పొందిన రూ.12,157 కోట్లను రెండేళ్లలో ఇవ్వనున్నట్లు కేంద్ర బడ్జెట్లో పేర్కొన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభంతో పోలవరం నిర్మాణ పనులలో తిరిగి వేగం పుంజుకుంది.

ఇక ప్రతిష్ఠాత్మకమైన ప్రజా రాజధాని అమరావతి పునర్నిర్మాణం లక్ష్యంగా సిద్ధం చేసిన ప్రణాళికలు ఆచరణలోకి వస్తున్నాయి. రాజధాని అమరావతి సమస్యలన్నింటినీ పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం, చకచకా నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సహకారం వలన ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ADB), ప్రపంచ బ్యాంకు కలిపి అమరావతికి 15 వేల కోట్ల దీర్ఘకాలిక ఋణం మంజూరు చేశాయి. అమరావతి నిర్మాణానికి రూ.11,000 కోట్ల రుణం మంజూరు చేస్తూ హడ్కో నిర్ణయంతో రాజధాని నిర్మాణ పనులు మరింత వేగం సంతరించుకుంటాయి. ఇప్పటికే సుమారు రూ.30 వేల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సీఆర్డీఏ టెండర్ల ప్రక్రియను కూడా ప్రారంభించింది. ఐదేళ్ల ఆర్థిక అధోగతి, విధ్వంసం నుండి విముక్తి కలిగి పోలవరం, అమరావతి ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణ పనులు తిరిగి ప్రారంభ కావడంతో రాష్ట్రంలో అభివృద్ధి పనుల సందడి మొదలయ్యింది.

ఆర్థికపరమైన ఇబ్బందులను అధిగమించి, ఆదాయ వనరులను పెంచుకుంటూ, పెట్టుబడులకు ముందుకు వస్తున్న పారిశ్రామిక సంస్థలకు ప్రోత్సాహకాలను ప్రకటిస్తూ.. సింగల్ విండో అనుమతులతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటుగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా భారీ పెట్టుబడులతో మెగా పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.

అలాగే పునరుత్పాదక రంగంలో ఐదేళ్లల్లో రూ.10 లక్షల కోట్ల విలువైన దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా 7.5 లక్షల మందికి ఉపాధితోపాటు, 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించి రాష్ట్రాన్ని గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీ 2024 సత్ఫలితాలను ఇస్తోంది.

ఫలితంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలలలోనే



కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఎన్టీపిసి, బిపీసీఎల్, ఎన్ హెచ్ పిసి తో పాటుగా రిలయన్స్, టాటా, మిట్టల్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో రూ.6,33,726 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జనవరి 30వ తేదీన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపిబి) సమావేశంలో 19,580 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉన్న మరో 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు.

ఈ పరిశ్రమల స్థాపనతో 4.30 లక్షల మందికి పైగా ఉద్యోగాలు రానున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు కేంద్రం నిధులు ఇచ్చింది. అలాగే కాకినాడ విశాఖ పెట్రో కారిడార్ సమస్యను కూడా కేంద్ర ప్రభుత్వం పరిష్కరిస్తే మరింతగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుంది.


రాష్ట్రంలోని వివిధ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్న చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి ఫలాలతో రాష్ట్ర ప్రజానీకానికి సంక్షేమ ఫలాలను అందిస్తూ ఏడాది పాలన (జూన్ 12,2025) లోపే సూపర్ సిక్స్ హామీలలో వీలైనన్ని ఎక్కువ అమలుచేసి తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించుకునే దిశగా వ్యూహరచన చేస్తున్నారు.

తదనుగుణంగా సూపర్ సిక్స్ లో మెగా డీఎస్సీ, దీపం పథకం కింద ఏటా ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాలను అమలు చేసిన ప్రభుత్వం జూన్ లోపు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సమాచారం. అలాగే ఏప్రిల్ 15 కంటే ముందే మత్యకార భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

అయితే వైసీపీ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంటూ చేపట్టిన ప్రచారం ప్రారంభించారు. దీనివలన జగన్ రెడ్డి చేసి పోయిన అప్పులు.. చేసిన విధ్వంసం కారణంగానే చంద్రబాబు పథకాలు ఇవ్వలేకపోతున్నారన్న అభిప్రాయం ప్రజల్లో బలపడే అవకాశం ఉంది. నిజానికి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వానికి సమయం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

2019 వైకాపా మొత్తం మానిఫెస్టోలో ఇచ్చిన 129 ఇచ్చిన హామీలలో కేవలం 49 హామీలు (38 శాతం) మాత్రమే అమలు చేసి 98 శాతం అమలు చేశామని బీరాలు పలుకుతున్నారు. సంపూర్ణ మద్య నిషేధం, సిపిఎస్ రద్దు వంటి హామీలను అసలు పట్టించుకొనే లేదు. రూ.3 వేలకు పెంచుతామన్న సామాజిక పింఛనుల పెంపుకు నాలుగేళు సమయం తీసుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం వెంటనే పింఛనులు రూ.4 వేలకు పెంచారు, అన్న క్యాంటీన్లు పెట్టారు, సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేయాలనే లక్ష్యంగా ముందుకు వెళున్నారు.

రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తేనే ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించగలమనే దృఢ నిశ్చయంతో రాష్ట్ర పునర్వైభవం కోసం ఇటుక ఇటుక పేర్చి రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్న కూటమి ప్రభుత్వ కృషి సాకారం కావాలని కోరుకుందాం.



**- లింగమనేని శివరామ ప్రసాద్**
(రాజకీయ, సామాజిక విశ్లేషకులు)

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, ఫిబ్రవరి 2025




## 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ దృష్టికి ఏపీ ఖజానా దుస్థితి!

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించిన సీఎం బాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల



న్యూఢిల్లీ: 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి కేటాయించే ఆర్థిక సంఘం నిధుల అంశంపై వారితో చంద్రబాబు, పయ్యావుల చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పనగారియాకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని నిధుల కేటాయింపు విషయంలో పెద్ద మనస్సు చేసుకోవాలన్న ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఛిన్నాభిన్నం చేసిందనే విషయాన్ని స్వయంగా నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికలో ఉందంటూ సమావేశంలో ప్రస్తావించారు. సీఎం, ఆర్థిక మంత్రితో పాటు పనగారియాను కలిసిన వారిలో ఏపీ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.




## త్వరలో దేశంలో ఏకరీతి టోల్ విధానం

ఢిల్లీ: జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. రోడ్లు ఆశించినస్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో.. ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. ప్రస్తుతం మనరోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని రాజ్యసభలో పేర్కొన్నారు.

## మూలాలను కాపాడుకునేందుకే లక్ష డప్పులు-వెయ్యి గొంతుకలు

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

హైదరాబాద్: తమ మూలాలను కాపాడుకోవడానికి త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తెలిపారు.



ఆరు అంశాలను కారణంగా చూపుతూ తమ కార్యక్రమానికి అనుమతి నిరాకరిస్తూ నోటీసు ఇచ్చారని, ఇది అన్యాయమని ఆయన అన్నారు. వారు పేర్కొన్న అంశాలకు సమాధానం ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తామని ఆయన చెప్పారు. తాము మాత్రం గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గిన్నిస్ బుక్కులో చోటు దక్కేలా తమ కార్యక్రమం ఉండబోతుందని ఆయన పేర్కొన్నారు. 1996లో ఎమ్మార్పీఎస్మొదటి బహిరంగ సభ నిర్వహించామన్నారు. ముప్పై ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించినప్పటికీ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమం 1994లో ప్రారంభమైనప్పటికీ, మొదటి రెండేళ్లు ఉద్యమ విస్తరణ కోసం పనిచేశామని అన్నారు.

వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు నిర్వహించామని, లక్షల మందిని సమీకరించామని, ఎప్పుడూ సమస్య రాలేదని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఉంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఇన్నేళ్లు నిలబడి ఉండేది కాదని వ్యాఖ్యానించారు. తమ అస్తిత్వం కోసం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయని ఆయన అన్నారు. తమ మూలాలను కాపాడుకునేందుకే లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల సాంస్కృతిక కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.



## అభివృద్ధే కూటమి అభిమతం

- స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో టీడీపీ అభివృద్ధికి ఓటు వేసిన వైసీపీలోని నిజాయితీ కార్పొరేటర్లు
- నగరాభివృద్ధిపై అవగాహన, ఆసక్తి ఉన్నవారే పార్టీలో చేరారు
- అవినీతిపరులకు టీడీపీలో చేరే అర్హత లేదు
- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

న్యూఢిల్లీ: వైసీపీ కార్పొరేటర్ లను పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేకపోయినా, అందులోని నిజాయితీపరుల ప్రవర్తనతో తీసుకున్నాం. వైసీపీలో కొందరు మూడు వంతెనల నిర్మాణానికి అడ్డుపడుతుండగా ఇంకొందరు మాత్రం నగరాభివృద్ధిని బలంగా కాంక్షిస్తున్నారు. అందులో భాగంగానే వైసీపీలోని పలువురు నిజాయితీపరులైన కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో టీడీపీ చేస్తున్న అభివృద్ధికి ఓటు వేశారు అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

ఢిల్లీలోని ఎన్నికల ప్రచారం పూర్తి చేసుకున్న పెమ్మసాని గుంటూరులోని స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాలను స్థానిక అధికారులు, నాయకుల ద్వారా తెలుసుకున్నారు. స్టాండింగ్ కమిటీ ఫలితాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందిన నేపథ్యంలో విలేకరులను ఉద్దేశించి ఆయన సోమవారం మాట్లాడారు. పెమ్మసాని సందర్భంగా మాట్లాడుతూ.. సోమవారం జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైసీపీలోని కొందరు నిజాయితీపరులే స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు మద్దతుగా నిలిచారని ఆయన తెలిపారు. ఎవరైతే మంచి వ్యక్తులు, ప్రజాపయోగ కార్యక్రమాలలో ముందుండే నాయకులు ఆ పార్టీలో ఉన్నారో, అటువంటి నాయకులనే పార్టీలోకి తీసుకున్నామని చెప్పారు.



సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి వార్షికోత్సవంలో పాల్గొని, విశేష పూజలు చేసిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ.





## గోమాతను రక్షించుకోవడం సనాతన ధర్మం

- కూటమి ప్రభుత్వం ప్రజల్లో అవగాహన పెంచుతోంది
- మంత్రి నిమ్మల రామానాయుడు


పెదవడ్లమూడి, మహానాడు: సనాతన ధర్మంలో గోమాతను పూజించడం, రక్షించడం, పెంచుకోవడం ద్వారా సేవ చేయడం పుణ్య కార్యక్రమంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గోమాతను రక్షించుకునేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తోందని అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం పెదవడ్లమూడి గ్రామంలో భగవాన్ శ్రీ సత్య షిర్డీ సాయిబాబా మందిరం 19వ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి నిమ్మల షిర్డీసాయిబాబా ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకుల ఆధ్వర్యంలోని గోమాత ఆర్గానిక్ డెయిరీ ఫామ్ ను సందర్శించిన మంత్రి స్వయంగా గోవులకు గ్రాసం అందించారు. తానూ ఒక రైతు కుటుంబం నుండి వచ్చిన వాడినేనని, గోమాత విలువ తనకు బాగా తెలుసని గోవుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, భక్తులనుద్దేశించి ప్రసంగించారు. ప్రధాన



మంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. విజన్ 2047 లక్ష్య సాధన దిశగా అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయ్యి, ప్రాజెక్టుల్లో జలకళ సంతరించుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సాయిబాబాను ప్రార్థించానని మంత్రి నిమ్మల తెలిపారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ,



19 ఏళ్ళుగా దేవస్థాన వార్షికోత్సవాలు నిర్వహిస్తుండటం ఎంతో సంతోషంగా ఉందంటూ నిర్వాహకులను మంత్రి అభినందించారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలి

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపు

అమరావతి, మహానాడు: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం జరిగింది. మంత్రి గొట్టిపాటి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమ పెన్షన్ల కోసం అత్యధిక వ్యయం చేస్తున్న రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. వందల కోట్ల రూపాయిలతో రోడ్ల నిర్మాణాలు, మరమతులు నిర్వహించామని వెల్లడించారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలతో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమానికి ఒక కొత్త నిర్వచనం చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటినీ ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని కూటమి నేతలకు, కార్యకర్తలకు మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన జగన్ ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను అంధకారంలోకి



నెట్టేసిందని, ప్రజలు ఒకసారి జగన్‌ను నమ్మి అధికారం కట్టబెడితే... రాష్ట్రాన్ని 20 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లారని ఆరోపించారు. మీడియా, సోషల్ మీడియాల సాక్షిగా వైసీపీ శ్రేణులు చేస్తున్న విష, చెడు ప్రచారాల విషయంలో కూటమి నేతలతో పాటు ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. జరగబోయే ప్రతి ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతర

- మున్సిపల్ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచక పర్వం
- మాజీ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం



తాడేపల్లి: కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పాతరేసిందని మాజీ మంత్రి, వైయస్సార్‌సీపీ సీనియర్ నేత జోగి రమేష్ మండిపడ్డారు. మున్సిపల్ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచక పర్వం చూసి ప్రజాస్వామికవాదులు నివ్వెర పోతు న్నారని ఆయన తెలిపారు. అధికార దుర్వినియోగంతో మున్సిపాలిటీల్లో మెజారిటీ లేకపోయినా సరే గద్దెనెక్కాలని తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలు, దాడులతో దిగజారుడు రాజ కీయం చేస్తోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జోగి రమేష్ చెప్పారు. మున్సిపల్‌ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల దౌర్జన్యాలకు, అరాచకాలకు, అక్రమాలకు పాల్పడ్డారో ప్రజలు గమనించారు. చంద్రబాబు పాలనను చూసి ప్రజలు విస్తుపోతున్నారు. చంద్రబాబు చెప్పేది ఒకటి, చేసేది మరొకటి.

ఇతర పార్టీల వారు టీడీపీలోకి రావాలంటే తమ పద వులను విడిచిపెట్టి రావాలని గతంలో ఎంతో నైతిక విలు వలను పాటించే వ్యక్తిగా ప్రకటించారు.

కానీ నేడు రాష్ట్రంలో మున్సిపల్ ఉప ఎన్నికల్లో ఎలాంటి ఫిరాయింపులు చేయిస్తున్నారో చూస్తే.. చంద్రబాబు రెండు నాలుకల దోరణితో ఎలా వ్యవహరిస్తారో అందరికీ అర్థమవుతోంది.

రాష్ట్రంలోని ఏ కార్పోరేషన్, మున్సి పాలిటీలోనూ మున్సిపల్ ఉప ఎన్నికలలో పోటీ చేసే కనీస మెజారిటీ కూడా కూటమి పార్టీలకు లేదు. డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల ఛైర్‌పర్సన్స్, వైస్ ఛైర్‌పర్సన్స్ ఎన్నికల్లో కనీస మెజారిటీ లేకుండా మీ అభ్యర్థులను ఎలా పోటీకి నిలబెట్టారు?



## కేసీఆర్‌కు లీగల్ నోటీసులు

హైదరాబాద్, మహానాడు: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు బిగ్ షాక్ తగిలింది.. అసెంబ్లీకి గైర్హాజరు అవుతున్న కేసీఆర్ కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ లీగల్ నోటీసులు పంపింది. అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని ఆయనకు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని ఫార్మర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ పాల్ కోరారు..

## ఈసారి జగన్ అసెంబ్లీకి రాకపోతే అనర్హతా వేటు : రఘురామ

ఉండి, మహానాడు: జగన్ అసెంబ్లీకి వస్తానంటున్నారని ఆయన రాకపోతే అనర్హతా వేటు పడుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరవై రోజుల పాటు అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు ఆటోమేటిక్‌గా పడుతుందని.. పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయన్నారు. అయితే, ఇక్కడ ఓ నిబంధన వర్తిస్తుంది. ముందుగా స్పీకర్ అనుమతి తీసుకుని గైర్హాజరు కావొచ్చు. ఎలాంటి అనుమతి లేకుండా సమాచారం లేకుండా మాత్రం అసెంబ్లీకి వెళ్లకపోతే సభ్యులపై అనర్హతా వేటు వేయవచ్చు.

జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి మాత్రమే వెళ్లారు. ఆ తర్వాత వెళ్లలేదు. ఆయన పార్టీ ఎమ్మెల్యేలను పంపడం లేదు. దాంతో అసెంబ్లీకి వెళ్లని ఎమ్మెల్యేలుగా వారు మిగిలిపోయారు. అసెంబ్లీకి వెళ్లకపోవడం వల్ల ప్రజల్లోనూ వారికి మద్దతు కనిపించే అవకాశం లేదు. ఒక వేళ అనర్హతా వేటు వేస్తే న్యాయస్థానాల్లోనూ ఊరట లభించే అవకాశాలు తక్కువ ఉంటాయి. అదే జరిగితే ఉపఎన్నికలు వస్తాయి. ఉపఎన్నికల్లో పులివెందుల సీటు కూడా నిలబెట్టుకోవడం కష్టమన్న అభిప్రాయం ఉంది. అందుకే జగన్ రిస్క్ లేకుండా ఒకటి, రెండు రోజుల్లో సభకు హాజరై ఆ తర్వాత మరో రెండు, మూడు సెషన్లు రాకుండా ఉండవచ్చని చెబుతున్నారు.

జగన్ అసెంబ్లీకి హాజరవుతారని.. వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఈ నెలలోనే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. జగన్ లండన్ నుంచి వచ్చినప్పటి నుంచి ఈ



ప్రచారం ఊపందుకుంది. తాజాగా ఆయన విజయవాడకు వచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలకు ఏమైనా క్లారిటీ ఇస్తారో లేదో చూడాల్సి ఉంది. వైసీపీ సోషల్ మీడియా మాత్రం ప్రచారం చేస్తోంది.

### పీవీ సునీల్ కుమార్‌ను ఎందుకు సస్పెండ్ చేయడం లేదు?

సీఐడీ విభాగం మాజీ అధిపతి పీవీ సునీల్ కుమార్ ను ఇప్పటివరకు ఎందుకు సస్పెండ్ చేయలేదని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పటికీ, ఒక బాధితుడిగా ప్రశ్నించే హక్కు నాకు ఉన్నదని రఘురామకృష్ణం రాజు అన్నారు. కస్టోడియల్ టార్చర్ కేసు కు సంబంధించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సూటిగా సమాధానం చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నేను ఎదుర్కొన్న దారుణమైన ఇబ్బందులను న్యాయస్థానాలలో ప్రస్తావిస్తూ, వ్యక్తిగతంగా కేసులు దాఖలు చేసినట్టుగా తెలిపారు. ఆ కేసుల గురించి మాట్లాడడానికి ఒక బాధితుడుగా నాకు స్వేచ్ఛ ఉందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. కేసులకు సంబంధించిన ప్రశ్నలను మాత్రమే అడగాలని ఆయన మీడియా ప్రతినిధులను కోరారు.

### నన్నే కాదు... మీడియా సంస్థలను కూడా సహా నిందితులుగా చేర్చారు

జగన్ ప్రభుత్వం, నాతో పాటు మీడియా సంస్థలపై కూడా తప్పుడు కేసులను బనాయించి సహా నిందితులుగా చేర్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సునీల్ కుమార్ కొనసాగిన సమయంలోనే, అప్పుడు ఇంటలిజెన్స్ విభాగం అధిపతిగా ఉన్న పీఎస్ఆర్ ఆంజనేయులు తో కలిసి కస్టోడియల్ టార్చర్ కుట్ర చేశారన్నారు. ఇప్పుడదే సునీల్ కుమార్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల సర్వీస్ రూల్స్ కు భిన్నంగా ఒక సామాజిక వర్గం కోసం సంస్థ ను స్థాపించగా, ఇదే అంశంపై గతంలో నేను కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినట్టు తెలిపారు. అంబేద్కర్ ఇండియా మిషన్ అనే సంస్థ ను పీవీ సునీల్ కుమార్ స్థాపించడం, ఒక అధికారిగా అనైతికమని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కూడా నా ఫిర్యాదుల పై స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక అందజేయాలని ఆదేశించింది. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరెంటెండెంట్ ప్రభావతి 65 ఏళ్ల వృద్ధురాలే కాకుండా, మహిళ కూడా కావడం వల్ల ఆమెను అరెస్టు చేసే అవకాశం లేకపోయినా, తప్పు చేశాననే భయంతో దాక్కున్నారన్నారు.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 04, ఫిబ్రవరి 2025 ‖

# టూరిజం అభివృద్ధిలో భాగమే 'చలి' ఉత్సవాలు!

**- జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**అరకు, మహానాడు:** ఉత్తరాంధ్రలోని అరకులో మూడు రోజులపాటు ఘనంగా చలి ఉత్సవాలు జరిగాయని, కూటమి ప్రభుత్వం టూరిజం అభివృద్ధిలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ఎన్నడూ లేని ఈ చలి ఉత్సవాలు నిర్వహించడంపై వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. ఈ ఉత్సవాల వల్ల




మన్యంలోని అరుకుతోపాటు పాడేరు, చింతపల్లి, లంబసింగి, ఇతర పర్యాటక ప్రాంతాలకు ప్రాధాన్యం వచ్చిందని తెలిపారు. చలి ఉత్సవాల్లో ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు వచ్చారని, వారి ఆనందం కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహించినట్టు చెప్పారు. గిరిజన ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు చలి ఉత్సవాలపై విమర్శలు ఆపాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదని శ్రావణ్ కుమార్ అన్నారు.



కొవ్వూరు మండలం నందమూరు గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు



**విజయనగరం:** టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ప్రస్తుత చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సోదరుడు కిమిడి సత్యన్నారాయణ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు. గత వారం రోజులు కిందట కిమిడి కళా వెంకటరావు సోదరుడు పరమ పదించిన నేపథ్యంలో, ఆయన సగృహానికి వెళ్లి కిమిడి సోదరులను పరామర్శించడం జరిగింది.



ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు గారు, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య , ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ , నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర. .



పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన త్వరలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరా బత్తుల రాజశేఖర్‌ని విజయానికి అందరూ సహకరించాలని కోరారు.



పెడన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్, యూనిట్, ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెడన ఎంఎల్ఏ కాగిత కృష్ణ ప్రసాద్, ఎంఎల్సి ఎన్నికల పరీలకులు గొట్టుముక్కల రఘురామరాజు పార్టీ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సురేష్, బీజేపీ నాయకులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

# ప్రజల ఆకాంక్షల మేరకే ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయం

◆ **ఎమ్మెల్యే గళ్ళ మాధవి**

**గుంటూరు, మహానాడు:** నగర ప్రజల ఆకాంక్షల మేరకే స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న ఎన్నికల సరళిని ఎమ్మెల్యే పరిశీలించి, కార్పొరేటర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నగర పాలక సంస్థలో జరుగుతున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపర్చిన అభ్యర్థులు ఈరాంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, ముప్పవరపు భారతి, షేక్ మీరావలి, దాసరి లక్ష్మి దుర్గ గెలుపొందారని, వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన అయిదేళ్ళ కాలంలో నగర అభివృద్ధికి వైసీపీ తిలోదకాలు ఇచ్చిందని ఆరోపించారు.

నగర అభివృద్ధికి కట్టుబడి, అనేక ఏళ్ల నాటి సమస్యలకు కూటమి అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోపే పరిష్కారం చూపిందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం తన కార్యాలయంలో గెలుపొందిన స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యేలు మాధవి, మొహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, జనసేన జిల్లా



అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్‌లు ఘనంగా సత్కరించి, వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వేముల పల్లి శ్రీరామ్ ప్రసాద్, మానం పద్మ శ్రీ, సాధు రాజేష్, ఆడక పద్మావతి, సంకూరి శ్రీనివాస్, అందుగుల సంతోష్, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.





# యర్రబాలెంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

◆ **శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి**

**అమరావతి, మహానాడు:** మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. సోమవారం ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కుటమి నేతలు, స్థానిక ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయంలోకి ప్రవేశించారు. అనంతరం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై ముత్యాలమ్మ తల్లి, జై పోతురాజు స్వామి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని వేది పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఈ మహోత్సవం అనంతరం మంత్రి నారా లోకేష్ ముత్యాలమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్థానికులతో కలిసి ఫోటోలు దిగారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎమ్ఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, గ్రామ మాజీ సర్పంచ్ భీమవరపు శ్రీనివాసరావు, యర్రబాలెం ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు పదిలం

◆ **ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**జగ్గయ్యపేట, మహానాడు:** ఇక్కడి ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో జగ్గయ్యపేట క్రికెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన జగ్గయ్యపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును స్థానిక నేతలతో కలిసి శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, దొంతు చిన్న, శ్రీరాం చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు





పెరుగుతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, గింజుపల్లి వెంకట్రావు, పేరం సైదేశ్వర రావు,ఇర్రి నరసింహారావు, నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, కారుపాటి దేవిడ్, యామర్తి బోస్ యాదవ్, గింజుపల్లి కృష్ణ, దువ్వల రామకృష్ణ, పూసల పుల్లారావు, కోటగిరి సుధాకర్, దోగుపర్తి నాగబూషణం, తాటి రామారావు, ఎనికే గోపి, గుమ్మా వెంకటేష్,హరి, షబ్బు, క్రికెట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

◆ **అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు**

◆ **వర్గల్‌లో అక్షరాభ్యాసాలు**

**బాసర:** నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. చదువుల తల్లిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలి వస్తున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అక్షరాభ్యాసం కోసం తీసుకొచ్చిన చిన్నారులతో ఆలయం ప్రాంగణంలో సందడిగా నెలకొన్నది. తెల్లవారు జామున మూడు గంటల నుంచే అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్నారు. కాగా, ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయకపోగవడంలో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వసతి కోసం ఎప్పటిలానే తిప్పలు తప్పడం లేదు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో అమ్మవారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది.

ఇక సిద్దిపేట జిల్లాలోని వర్గల్‌లో కూడా వసంత పంచమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. విద్యా సరస్వతి అమ్మవారికి వేకువజామునే వేదపండితులు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. అక్షరాభ్యాసాల కోసం చిన్నారులతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్షరాభ్యాసాల కోసం అధికారులు ఆలయంలో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేశారు.



కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద మూడేళ్ళుగా జగ్గంపేట శాసన సభ్యుడు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు ఈ వారం జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గొంతిన శేషులు జ్ఞాపకార్థం వారి మనవడు గొంతున సాయి కృష్ణ ఆర్థిక సహాయం అందించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ దాత సాయి కృష్ణ, శేషులు కుమార్తె నకిరెడ్డి మంగతో కలిసి సోమవారం పేదలకు అన్నం వడ్డించారు.



గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీకి చెందిన ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, ముప్పవరపు భారతి, షేక్ మీరావలి, జనసేనకు చెందిన దాసరి లక్ష్మి దుర్గ గెలుపొందారు.

# నాన్నకు భారత్ రత్న రావాలి

**- బాలకృష్ణ**

**హిందూపురం, మహానాడు:** నాకు పద్మ భూషణ్ కాదు... నాన్నకు భారత్ రత్న రావాలి అని నందమూరి బాలకృష్ణ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం నాకు ప్రదానం చేసిన పద్మభూషణ్ అవార్డు కంటే... నాన్నకు భారతరత్న అవార్డు రావాలని కోట్లాది మంది తెలుగు ప్రజలు ఆకాంక్ష అని అన్నారు. కచ్చితంగా నందమూరి తారక రామారావుకు భారతరత్న అవార్డు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు భారతరత్న అవార్డు తెలుగు ప్రజలు, తెలుగు జాతీయ సాధిస్తుందని నా బాలకృష్ణ దీమా వ్యక్తం చేశారు.



సాలూరు పట్టణంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే శ్యామలాంబ అమ్మవారి పండుగ ఈ సంవత్సరం మే 18, 19, 20 తేదీల్లో జరపాలని పెద్దలు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు ఎంతో ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారని, ఈ వేడుకను సజావుగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శ్యామలాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సాలూరు యువరాజు అనువంశిక ధర్మకర్త విక్రమ చంద్ర సన్యాసిరాజు, మాజీ శాసన సభ్యుడు ఆర్‌పీ భంజ్ దేవ్, పలువురు ప్రజా ప్రతినిధులు, భక్తులు, కమిటీ సభ్యులు హాజరై పండుగ ఏర్పాట్లపై చర్చించారు.

# హిందూపురం మున్సిపల్ చైర్మన్‌గా రమేష్ ఎన్నిక

◆ **వైసీపీవి విలువలు లేని రాజకీయాలు**

◆ **నందమూరి బాలకృష్ణ**

**హిందూపురం, మహానాడు:** మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ, హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే పార్థసారథి సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన టిడి రమేష్‌కి డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ, పార్థసారథి మాట్లాడారు. హిందూపురంలో కూటమి చేస్తున్న అభివృద్ధిని చూసి 13 మంది కౌన్సిలర్లు వాళ్ల వార్డులో అభివృద్ధి కోసం టీడీపీలోకి చేరారు. వాళ్లు పార్టీ మారిన రోజు పార్టీ నుండి సస్పెండ్ చేసి సోమవారం కొత్తగా కౌన్సిలర్లకు విప్ జారీ చేయడం అర్థరహితమని అన్నారు. విలువలు లేని రాజకీయాలు చేశారు. కాబట్టి 151 సీట్లు వచ్చినా అయిదేళ్ళలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారన్నారు.

కేవలం 11 సీట్లు వచ్చాయంటే మీ నిరంకుశ పాలనకి ప్రజలు చరమగీతం పాడారని, ఇప్పటికైనా ప్రజల కోసం రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని వారు వైసీపీకి హితవు పలికారు. అనం తరం గెలిచిన మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్లు, పార్లమెంట్ సభ్య లకు ఘన సత్కారం జరిగింది.







జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, ఫిబ్రవరి 2025 ||



## రాజశేఖరాన్ని అఖండ మెజార్టీతో గెలిపించండి

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**



**రాజమహేంద్రవరం, మహానాడు:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో విజయం చేకూర్చాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా స్థానిక 11వ డివిజన్‌లో పరిశీలకుడు బోళ్ల వెంకట కృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, వై శ్రీను, పిక్కి నాగేంద్ర, యెనుముల రంగబాబు, కురగంటి సతీష్ తదితర నాయకులతో కలిసి డివిజన్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ డివిజన్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి తమ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరానికి ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.



## ఆలపాటిని ఘనపాటిని చేసుకుందాం

◆ **ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, మహానాడు:**
ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ముఖ్య నేతలతో పట్టణంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. శాసన సభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రానున్న కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఆలపాటిని ఘనపాటిగా చేసుకుందామని, ప్రజల కష్టలు తెలిసిన వ్యక్తిని గెలిపించుకుందామని, పట్టభద్రులు తొలి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజా కు వేసే విధంగా అందరు కృషి చేయాలని కోరారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలలోనే ఎన్నో అభివృద్ధికి కార్యక్రమలు చేసి చూపించాం అని అన్నారు రానున్న రోజుల్లో 20 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రానున్న పట్టభద్రుల ఎన్నుకకు నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్, చిలకలూరిపేట శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు, సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల శాసన సభ్యుడు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, పెదకూరపాడు శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్, నరసరావుపేట, జనసేన ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని, రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నరసరావుపేట, బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ, నరసరావుపేట పరిశీలకుడు, మన్నవ మోహన్ కృష్ణ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సానుకూల వాతావరణంలోనే సమస్యలు పరిష్కరించుకోండి


**ఏపీ, తెలంగాణకు కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ హితవు**

**ఢిల్లీ:** హెూంశాఖ కార్యాలయంలో సోమవారం రెండు రాష్ట్రాల అధికారుల భేటీ ముగిసింది. ఇటీవల కేంద్ర హెూంశాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గోవింద్ మోహన్ తొలిసారి విభజన చట్టంపై సమీక్షించారు. విభజన చట్టం 9, 10 షెడ్యూల్?లోని అంశాలపై రెండేళ్ల తర్వాత సుదీర్ఘ సమీక్ష జరిగింది. 9, 10 షెడ్యూల్?లోని సంస్థల విభజనపై చర్చించినట్టు సమాచారం. ఆస్తులు, అప్పుల పంపకాలపై ఎక్కువగా చర్చించినట్టు, ఇరు రాష్ట్రాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పినట్టు సమాచారం. అలాగే, ప్రస్తుత ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఉన్నాయని, ఈ వాతావరణంలోనే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నట్టు అభిప్రాయం వ్యక్తమైంది. విదేశీ సంస్థల నుంచి తీసుకున్న అప్పుల పంపకంపై న్యాయసలహా మేరకు నడుచుకోవాలని మోహన్ ఉభయులకు సూచినట్టు తెలిసింది.




అయితే, న్యాయ సలహాపై తమ ఏజీల అభిప్రాయం తీసుకుంటామన్న ఏపీ, తెలంగాణ చెప్పగా, న్యాయ సలహా త్వరగా తీసుకోవాలని, ఏజీల అభిప్రాయం మేరకు వచ్చే భేటీలో నిర్ణయం తీసుకుందామని మోహన్ అన్నట్టు సమాచారం. అదే విధంగా సంస్థల విభజన, ఆస్తులు, అప్పుల పంపకాలపై కీలక సూచనలు చేశారంటున్నారు. 9, 10 షెడ్యూల్?లోని 20 సంస్థల నిధుల పంపకంపై సానుకూల దృక్పథంతో ఉండాలని, ఉన్నతాధికారులస్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని మోహన్ సూచించారు.

అధికారుల స్థాయిలో కాకుంటే ప్రభుత్వాధినేతలతో చర్చించి కొలిక్కి తేవాలని, ఎక్కువ వాటాకు పట్టుపడితే ఇద్దరికీ నష్టమని హితవు పలికినట్టు తెలిసింది. అభిప్రాయ భేదాలతో కోర్టుకు వెళ్తే ఏం జరుగుతుందో చెప్పలేమన్నట్టు, కోర్టుకు వెళ్తే తామేమీ చేయలేమని కేంద్ర హెూంశాఖ చెప్పినట్టు, కోర్టులో కేసు ఎప్పటికి తేలుతుందో చెప్పలేమని అన్నట్టు సమాచారం. మౌలిక వసతుల ప్రాజెక్టులకు తమ మద్దతుంటుందని చెప్పినట్టు తెలిసింది.



టిటిడి బోర్డు సమావేశం ప్రతినెల చివరి మంగళవారం నిర్వహించేలా టిటిడి చైర్మన్ ప్రకటించడం అభినందనీయం. అలాగే బోర్డు సమావేశాన్ని సైతం తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో నిర్వహించేలా చైర్మన్ సభ్యులు నిర్ణయం తీసుకోవాలని శ్రీవారి భక్తుడు నవీన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టిటిడి బోర్డు సమావేశం అనేక సంవత్సరాలుగా తిరుమల కొండపై ఉన్న అన్నమయ్య భవన్‌లో నిర్వహిస్తున్నారు దీని కారణంగా టిటిడి పై అనవసరపు ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ భారం పడకుండా తిరుపతిలో బోర్డు సమావేశంపై తగు చర్యలు తీసుకుంటారని ఆయన కోరారు.



రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ రంగుమహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్‌లో డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు.

## 'ఫీజు పోరు' కలెక్టరేట్ల ముందు కాదు.. జగన్ ప్యాలెస్ ముందు చేయండి!

◆ **టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం**

**మంగళగిరి, మహానాడు:** లోకేష్ ఫీజు రీ యింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని కల్పించారు. వైసీపీ నాయకులు తమ ముఖాలపై పేడ నీళ్లు చల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలి. 2024 వరకు వైసీపీ విద్యార్థుల తల్లిదండ్రులకు మానసిక క్షోభ మిగిల్చింది. లోకేష్ 8 నెలల్లో 8 వందల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయడం హర్షించదగ్గ పరిణామం. వైసీపీ ప్రభుత్వం కోడిగుడ్ల బకాయిలు 200 కోట్లు, చిక్కీల బకాయిలు రూ.56 కోట్లు, విద్యార్థులకు బ్యాగులు, బెల్టులు, బూట్ల బకాయిలు రూ.920 కోట్లు పెట్టి వెళ్లింది. లోకేష్ విద్యారంగంలో అనేక రకాల విద్యార్థి సంస్కరణలను తెచ్చారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం అన్నారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.



2019కి ముందు జగన్ తన పాదయాత్రలో చెప్పిన అబద్ధం చెప్పకుండా విద్యార్థి లోకాన్ని మోసం చేశారు. వారి ఓట్లను దండుకుని అధికారంలోకి వచ్చారు. 2019లో అధికారంలోకి వచ్చాక 2024 వరకు విద్యార్థుల తల్లిదండ్రులకు మానసిక క్షోభను మిగిల్చారు. అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులు ఉద్యోగాలు, విద్యార్థులు ఫీజు రీ యింబర్స్‌మెంట్, పేద విద్యార్థులు స్కాలర్ షిప్స్, హాస్టల్ విద్యార్థులు కాస్మోటిక్ ఛార్జెస్ అడిగితే విద్యార్థుల్ని, విద్యార్థి సంఘ నాయకులను పోలీసులచే లాఠీలతో కొట్టించారు.

పేద విద్యార్థుల తరపున నిలబడిన విద్యార్థి సంఘ నాయకుల్ని జైళ్లకు పంపారు. రాబోయే తరాలు మరచిపోని విధంగా ఇబ్బందులు పెట్టారు. 2019-24 వరకు రూ.2,830 కోట్లు ఫీజు బకాయిలు, వసతి దీవెన పేరుతో 989 కోట్లు, కోడిగుడ్ల బకాయిలు 200 కోట్లు, చిక్కీల బకాయిలు రూ. 56 కోట్లతో కలిపి మరికొన్నింటిని... మొత్తంగా 5,447 కోట్లు జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని విమర్శించారు.

పేద విద్యార్థులకు లోకేష్ అండగా ఉన్నారు. బయట ఏ వర్గాన్ని కదిలించినా జగన్ వర్గాన్ని చీపుర్లతో కొట్టే పరిస్థితి ఉంది. వైసీపీ నాయకుల నేడు ఫీజు పేరు పేరుతో విద్యార్థులను రెచ్చగొట్టాలని చూస్తున్నారు.

వైసీపీ పార్టీని బతికించుకోవడానికి, తన పార్టీలో రాజకీయ నిరుద్యోగులుగా ఉన్న కొందరు యువకులను రెచ్చగొట్టి కలెక్టరేట్ల ముందు 'ఫీజు పోరు' చేస్తామంటున్నారు. 2022లో వైసీపీ అధికారంలో ఉండగా శ్రీకాకుళం జిల్లా వన్ టౌన్ పోలీసు స్టేషన్ ఎదుట ఫీజు రీ యింబర్స్‌మెంట్ రాలేదని ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. డిసెంబర్ 17, 2023న నెల్లూరు జిల్లా కావలిలో దాదాపు 30 మంది ఫైనల్ ఇయర్ నర్సింగ్ విద్యార్థులను నర్సింగ్ కళాశాల బయటకు పంపేసింది నిజామా కాదా? దీనికి వైసీపీ దొంగల ముఠా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇది జానారెడ్డి సర్వే!

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

తెలంగాణ కాంగ్రెస్ కార్చిచ్చు రగులుకుంది. ఒక్కరోజు క్రితమే హన్మకొండ వేదికగా రెడ్లపై విరుచుకుపడిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.. తాజాగా తన సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్ వేదికగా సీనియర్ నేత జానారెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేసిన ఆరోపణలు కాంగ్రెస్‌ను కుదిపేస్తోంది. ఇది జానారెడ్డి సర్వే. దొంగ సర్వే. కేసీఆర్ చేసిన సర్వేనే కరెక్టు అంటూ మల్లన్న చేసిన ఆరోపణలు.. బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రంగా మారగా, కాంగ్రెస్ మాత్రం బడుగుల ముందు ముద్దాయిలా నిలబడాల్సిన విషాద పరిస్థితి. సొంత పార్టీనే అస్త్రశస్త్రాలతో విరుచుకు పడతుంటే, సీఎం రేవంత్‌రెడ్డి-పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ప్రేక్షకపాత్ర పోషించాల్సిన దుస్థితి.

అయితే కులగణనకు ఆదేశాలిచ్చి, కమిటీ వేసిన సీఎం రేవంత్‌రెడ్డిని గాని, కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గాని విమర్శించకుండా.. మల్లన్న కేవలం జానారెడ్డిని మాత్రమే విమర్శించడం వ్యూహాత్మకమేనని, దీని వెనుక పెద్దతలలు ఉన్నాయన్న వ్యాఖ్యలు, కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. కులగణన కమిటీలో జనారెడ్డి సభ్యుడు కానప్పుడు, సబ్ కమిటీ నివేదికలో ఆయన సంతకం లేనప్పుడు.. జానారెడ్డిని ఎందుకు బాధ్యుడిని చేస్తున్నారో అర్థం కావడం లేదని సీనియర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

బహుశా ఎమ్మెల్సీ మల్లన్నకు..సీఎం రేవంత్‌రెడ్డిని నేరుగా పేరు పెట్టి విమర్శించే ధైర్యం లేకనో, లేదా అనేక మొహమాటాల కారణంగానో విధాన నిర్ణయం తీసుకున్న ఆయనను విడిచిపెట్టి, అసలు కమిటీతో ఎలాంటి సంబంధం లేని జానారెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకోవడంపెట్క పార్టీ వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్లగొండ నేతలు మల్లన్నను వ్యతిరేకించినా.. రేవంత్ పట్టుపట్టి టికెట్ ఇప్పించిన కృతజ్ఞత, మల్లన్న మౌనానికి కారణం అయి ఉండవచ్చ"ని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

"ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వద్ద జరిగిన కొన్ని సమావేశాల్లో జానారెడ్డితో పాటు బీసీ నేత, మాజీ ఎంపి కేశ వరావు కూడా హాజరయ్యాయని, మరి మల్లన్న ఆయనపై ఎందుకు విమర్శలు చేయలేదన్న ప్రశ్న తెరపైకి వచ్చింది. అసలు కమిటీలో ఉన్న బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా బీసీలకు ద్రోహం చేసినట్లేనా? పొన్నంను కూడా మల్లన్న అనుమానిస్తున్నట్లే కదా? మల్లన్న వ్యాఖ్యలపై కమిటీ సభ్యుడైన పొన్నం ప్రభాకర్ స్పందించక పోవడమే ఆశ్చర్యంగా ఉంద"న్న వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

" కేసీఆర్ చేసిన సర్వేనే వందశాతం కరెక్ట్. ఇది బోగస్ సర్వే. ఇది జానారెడ్డి సర్వే. సిగ్గుశరం ఉండాలి. 21 లక్షలమంది బీసీలను చంపడానికి! కేసీఆర్ సర్వే చేసినప్పుడు ముంబయి, దుబాయ్‌లో ఉన్నోడు కూడా వచ్చి సమగ్ర సర్వేలో పాల్గొన్నాడు. 21 లక్షలమంది బీసీలు ఏరి? మేం సంకలు గుద్దుకోవాలా మీరు సర్వే చేసినందుకు? ఇది దేశానికి మార్గదర్శకమైన సర్వేనా? ముఖ్యమంత్రి గారూ.. 21 లక్షలమంది చచ్చిపోయారా? వాళ్ల శవాలు ఎక్కడున్నాయ్?

బీసీల జనాభా తగ్గింది. ఎస్సీల జనాభా తగ్గింది. కేవలం ఓసీలే 16 లక్షలమంది పుట్టారు. జానారెడ్డి ఎక్కడ చర్చకు కూర్చుందామో చెప్పండి. నేను వస్తా. ఇంకా ఎంతమంది బీసీల రక్తం తాగుతావ్? ఈ సర్వే మొదలయినప్పటి నుంచి తెరవెనుక నువ్వు ఏమేం చేశావో మాకు తెలుసు. డేటాను మేనిప్లేట్‌చేసిన డ్రామా మాకు తెలుసు. 2014లో కోటి 85 లక్షలమంది ఉన్న బీసీలు, ఇప్పుడు కోటి 64 లక్షలకు వస్తారా? ఎటుపోయారు ఆ 21 లక్షల మంది బీసీలు? ఈ ప్రభుత్వం బీసీలను నయవంచన చేసింది. ఇది చీటింగ్. ఇంత బోగస్సా?

ఈడబ్ల్యుఎస్ వాళ్లకోసం దొంగలెక్కలు. ఓసిల రిజర్వేషను కాపాడుకునేందుకు వేసిన దొంగలెక్కలు. ఇదేనా రాహుల్‌గాంధీ చెప్పింది" అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సీఎం రేవంత్ సర్కారుపై తిరుగుబాటు చేశారు. తీన్మార్ మల్లన్న వీడియో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని బీసీల ముందు ముద్దాయిగా నిలబెట్టింది.

కాగా తీన్మార్ మల్లన్న ఈసారి ఏకంగా సీనియర్ నేత జానారెడ్డి లక్ష్యంగా చేసిన ఆరోపణలపై, కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కులగణన కమిటీతో సంబంధం లేని జానారెడ్డిని విమర్శించిన మల్లన్నపై క్రమశిక్షణ చర్యలు తీసుకోరా? బహిరంగ వేదికలపై రెడ్లు, ఓసీలపై విరుచుకుపడుతున్న తీన్మార్ మల్లన్నకు, పార్టీలో ఎవరి దన్ను లేకపోతే ఆ స్థాయిలో చెలరేగడం సాధ్యమా? ప్రత్యేకించి నల్లగొండ రెడ్లనే తొలినుంచి లక్ష్యంగా చేసుకుని, మహబూబ్‌నగర్ రెడ్లను విస్మరించడం వ్యూహాత్మకమా? అసలు మల్లన్నకు హెలికాప్టర్‌లో తిరిగేంత ఆర్థిక స్తోమత ఎక్కడిది? అది ఎవరు సమకూర్చారు? మల్లన్నకు కాంగ్రెస్‌లో కీలకనేత మద్దతు లేకపోతే, ఈ స్థాయిలో చెలరేగడం సాధ్యమవుతుందా?

అసలు సొంత పార్టీ ప్రభుత్వ విధానాలనే బహిరంగంగా విమర్శిస్తుంటే.. పార్టీలో క్రమశిక్షణ కమిటీ అనేది ఉందా? లేదా? రేపు మరొక ఓసీ నేత మల్లన్న మాదిరిగానే.. బీసీ, ఎస్సీ, మైనారిటీలను ఇదేవిధంగా బహిరంగ వేదికపై విమర్శిస్తే వారిని కూడా ఇలాగే వదిలేస్తారా? అని జానారెడ్డిని సమర్థించే వర్గం పీసీసీ చీఫ్‌ను నిలదీస్తోంది.

ఈ వ్యవహారం ఇప్పుడు అటు సీఎం రేవంత్‌రెడ్డికి తలనొప్పిలా పరిణమించింది. గత కొద్దిరోజుల నుంచి తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా కాకుండా, స్వతంత్ర నేతగా మాట్లాడుతున్నప్పటికీ సీఎం రంగంలోకి దిగి జోక్యం చే సుకోకపోవడంపై, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీఎం తన మౌనాన్ని కొనసాగిస్తే.. తీన్మార్‌ను ఆయన ప్రోత్సహిస్తున్నారన్న తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం లేకపోలేదని సీనియర్లు హెచ్చరిస్తున్నారు.

పైగా మహబూబ్‌నగర్ రెడ్లను విడిచిపెట్టి ప్రత్యేకించి నల్లగొండ రెడ్లను విమర్శించడం, అందులో సీనియర్ నేత జానారెడ్డిని లక్ష్యంగా చేసుకోవడం సహజంగానే అలాంటి అనుమానాలకు తావిస్తోందని, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రెడ్డి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

జానారెడ్డితో సన్నిహిత సంబంధాలు, ఆయన కుమారులతో స్నేహసంబంధాలున్న సీఎం రేవంత్‌రెడ్డి.. గురువులాంటి జానారెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్సీ మల్లన్న బహిరంగ ఆరోపణలు చేసినా జోక్యం చేసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉంది. "మరి మల్లన్న మహబూబ్‌నగర్ రెడ్లను ఎందుకు విమర్శించడం లేదు? అక్కడ బీసీలకు న్యాయం జరుగుతోందా? నల్లగొండ జిల్లాలో పార్టీని నిలబెట్టేందుకు మేం ఎన్ని త్యాగాలు, ఎన్ని పోరాటాలు చేశామో మీకు తెలుసా? మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా రెడ్ల డబ్బులు, సహకారం లేకుండానే మల్లన్న గెలిచారేమో గుండెలపై చేయి వేసుకుని చెప్పమనండి చూద్దాం. మల్లన్న తీరు మాకు నచ్చకపోయినా, కేవలం రేవంత్ చెప్పిన్న కారణగానే ఆయన గెలుపుకోసం పనిచేశాం. ఇప్పుడు ఆయన మా మీద కత్తులు దూస్తుంటే, రేవంత్‌రెడ్డి మౌనంగా ఉండటం దారుణ"మని ఓ రెడ్డినేత ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలోనే దీనిపై స్పందిస్తామన్నారు.

### పార్టీ నుంచి వెళ్లే వ్యూహమా?

కాగా తీన్మార్ మల్లన్న గత కొద్దికాలం నుంచి బీసీ కార్డుతో రెడ్లు-అగ్రులాల వ్యతిరేక వైఖరి తీసుకుని.. బహిరంగంగా వారిపై తిరుగుబాటు చేయడం వెనుక, వ్యూహాత్మక అడుగులు ఉన్నాయన్న అనుమానాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో.. పార్టీ నుంచి బయటకు వచ్చేందుకే, మల్లన్న ఈ మార్గం ఎంచుకున్నట్లు కనిపిస్తోందంటున్నారు. అందుకే పార్టీ-ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడటం ద్వారా, కాంగ్రెస్ నుంచి బహిష్కరణ కోరుకున్నట్లు కనిపిస్తోందని సీనియర్లు విశ్లేషిస్తున్నారు. అప్పుడు తెలంగాణలో రెడ్లను ఎదుర్కొని, వారి చర్యలకు బలైన బీసీ నేతగా ఆ వర్గాల్లో గుర్తింపు పొందడమే మల్లన్న అసలు వ్యూహంగా కనిపిస్తోందని పార్టీ నేతలు చెబుతున్నారు.

## విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటాం

◆ **పూర్తిగా అధ్యయనం చేశాకే ఏకాభిప్రాయంతో నిర్ణయాలుంటాయి**
◆ **డిగ్రీ కాలేజి యాజమాన్యాలతో మంత్రి నారా లోకేష్ సమావేశం**
◆ **5 ఏళ్ల అఫ్లియేషన్ విధానానికి మంత్రి లోకేష్ గ్రీన్ సిగ్నల్**

**అమరావతి:** విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా ఉన్నత విద్యావ్యవస్థలో ప్రక్షాళన చేపడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఎపి ప్రైవేట్ డిగ్రీ కాలేజి మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ నిర్ణయాలన్నింటినీ గుడ్డిగా వ్యతిరేకించడం తమ ప్రభుత్వ అభిమతం కాదని, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి స్టేక్ హెూల్డర్లతో చర్చించిన తర్వాత ఏకాభిప్రాయంతో మాత్రమే కీలకాంశాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని భావిస్తున్నా... విద్యాశాఖలో ఇన్ని సమస్యలు ఉంటాయని నేను ఊహించలేదు... సవాల్ గా స్వీకరించి ఒక్కో సమస్యను పరిష్కరిస్తున్నా. ప్రజాప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవు... అయితే ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరూ దానికి కట్టుబడి ఉండాల్సిందే. రాష్ట్రంలో విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దేందుకు కలసికట్టుగా ముందుకు తీసుకెళ్దామని మంత్రి లోకేష్ అన్నారు. ప్రైవేటు డిగ్రీ కాలేజి యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు డిగ్రీ కళాశాలలకు ప్రతిఏటా అఫ్లియేషన్ స్థానంలో అయిదేళ్ల అఫ్లియేషన్ విధానాన్ని తెచ్చేందుకు మంత్రి లోకేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యాజమాన్యాల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతినెలా ఉన్నత విద్యాశాఖ అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులతో ఉమ్మడి సమావేశం ఏర్పాటుచేస్తామని చెప్పారు.

ఎపి ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు సమస్యలను విన్నవిస్తూ... గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిఏటా అఫ్లియేషన్ విధానం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అయిదేళ్లకోసారి అఫ్లియేషన్ విధానాన్ని అమలుచేయాలి. అఫ్లియేషన్ ఫీజు ఒక్కో యూనివర్సిటీ పరిధిలో ఒక్కొక రకంగా ఉంటోంది. రాష్ట్రమంతటా కామన్ ఫీజు విధానాన్ని అమలుచేసే అంశాన్ని ప్రవేశపెట్టండి. పాత డిగ్రీ కాలేజిలతోపాటు కొత్త కళాశాలలకు కూడా నిర్ణీత సమయంలో అదనపు కోర్సులకు అనుమతి ఇచ్చేలా జిఓ నెం.36ని సవరించండి. రెగ్యులేటరీ కమిషన్ పరిధిలో ఫీజుల నిర్ణయం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. దీనివల్ల క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించలేకపోతున్నాం. వయబిలిటీ ఆధారంగా బేసిక్ ఫీజు నిర్ణయం జరగాలి. డిగ్రీ కళాశాలల్లో ఆన్ లైన్ అడ్మిషన్ విధానంలో మార్పులు తేవాలి. ఇంటర్మీడియట్ అడ్మిషన్ తరహాలో డిగ్రీ అడ్మిషన్లు చేపట్టే విధానాన్ని పరిశీలించండి. గత ప్రభుత్వంలో తెచ్చిన 70:30 మేనేజ్ మెంట్ కోటా విధానం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. ఈ విధానం స్థానంలో ఆప్షనల్ విధానాన్ని అమలుచేయండి. సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానంవల్ల రాబోయే



రోజుల్లో ఉన్నత విద్యారంగం పెనుసవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనివల్ల విద్యార్థులు వివిధరకాల అవకాశాలను అందిపుచ్చుకునే స్కోప్ తగ్గిపోతుంది. ఇప్పటికే డిగ్రీ కాలేజిల్లో ఫ్యాకల్టీ కొరత తీవ్రంగా ఉంది. సింగిల్ మేజర్ విధానం వల్ల ఈ కొరత మరింత తీవ్రతరం అవుతుంది. టీచింగ్ ఫీల్డ్ కు వెళ్లే వారికి ఖచ్చితంగా కాంబినేషన్ సబ్జెక్ట్స్ ఉండాలి. సిలబస్ రీ స్ట్రక్చర్ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయండి. ఎంసెట్ లో కటాఫ్ ను 25శాతం మార్కుల స్థానంలో 40శాతం మార్కుల విధానాన్ని అమలు చేయండి. నాలుగేళ్ల డిగ్రీ విధానంలో 4వఏడాదికి విద్యార్థిని ప్రమోట్ చేసేటప్పుడు గత మూడేళ్లలో 50శాతం మార్కులు ఉండాలన్న నిబంధన తొలగించండి.

బిబిఎ, బిసిఎ కోర్సులకు ఎఐసిటిఇ నుంచి అనుమతి తీసుకునే విధానాన్ని తొలగించి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ లేదా యూనివర్సిటీ పరిధిలో అనుమతులు మంజూరు చేయండి. ఎఐసిటిఇ నుంచి అనుమతుల కోసం ప్రతి సెక్షన్ కు 20వేల చొప్పున ఒక్కో కోర్సుకు 60వేలు చెల్లించాల్సి రావడం కళాశాలలకు భారంగా ఉంది. అంతేకాకుండా 22వేల నుంచి 25వేల చదరపు అడుగుల స్థలం ఉండాలన్న నిబంధన కూడా ఇబ్బందికరంగా తయారైంది. ఈ విషయంలో గతంలో ఎలా ఉంటే అలాగే అనుమతులు ఇచ్చేలా కేంద్రంతో మాట్లాడండి. కళాశాలలకు వివిధ రకాల అనుమతులు ఇచ్చే విషయంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కొనసాగించండి. ఈ విషయంలో సాధ్యమైనంత హయ్యర్ ఎడ్యుకేషన్ విభాగం జోక్యాన్ని సాధ్యమైనంత తగ్గించండి. సిలబస్ ప్రకారం టెక్స్ట్ బుక్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోండి. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మ్యాన్ పవర్ కోసం ఈ-జాబ్ పోర్టల్ ను విస్తృతపర్చండి. డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు నిర్ణీత భూమి ఉండాలన్న నిబంధన విషయంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అడ్డగోలు విధానాన్ని సరిచేయండి. ఇంజనీరింగ్ కాలేజిలకు 10నుంచి 5ఎకరాలకు తగ్గించి, డిగ్రీ కాలేజిలకు మాత్రం 2ఎకరాల నుంచి 5ఎకరాలకు పెంచడం అసంబద్ధం. స్కిల్ డెవలప్ మెంట్ కు సంబంధించి ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్‌లను విద్యార్థులకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలతో అనుసంధానం చేయాలని కళాశాలల యాజమాన్య ప్రతినిధులు కోరారు.

సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, పర్చూరి అశోక్ బాబు, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రైవేట్ డిగ్రీ కాలేజి మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు బట్టు శ్యాం ప్రసాద్, గంటా వెంకటయ్య, వై.వెంకటేశ్వర రావు, జగన్మోహన్, మధుబాబు నాయుడు, ఎం.శ్రీనివాసులు, వి.నాగసతీష్, నల్లమిల్లి శేషారెడ్డి, తేజోమూర్తి, కావలి రాజ్ కుమార్, పెదిరెడ్డి ఉమామహేశ్వరరావు, గోలి వెంకట్రావు, గణేష్ చౌదరి, గొల్లు శ్రీనివాసరావు, ఆకుల బాపన్ననాయుడు, సత్యనారాయణరెడ్డి, బర్ల సత్యనారాయణ, ఎన్.సుగుణ, ఎంఎస్ఆర్ ఆంజనేయులు, నామన కనకయ్య, కొప్పిశెట్టి రమణయ్య, దావులూరి ప్రభాకర్ రావు, గొట్టుముక్కల సుధీర్ కుమార్ రాజు, కె.గుండా రెడ్డి, జె.రామాంజి, జి.వెంకటరెడ్డి, సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి, కె.జయరాం, వి.రాజశేఖర్, జి.సుబ్బారెడ్డి, పి.మదన్ మోహన్ రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, నరసింహారావు, ఎస్ కె హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, ఫిబ్రవరి 2025 ||



## 'సతీ లీలావతి' ప్రారంభం

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో.. వైవిధ్యమైన ప్రాతలతోకథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి'. సోమవారం ఉదయం ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీ ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా,సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య "ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్‌టైనర్‌గా 'సతీ లీలావతి' రూపొందుతుంది. మనస్ఫూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కుతుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్‌తో మెప్పించనున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా నుంచే ప్రారంభిస్తున్నాం" అన్నారు.



## కన్నప్పలో ప్రళయకాల రుద్రుడు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను మోహన్ బాబు అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ పెంచేశారు. ప్రతీ సోమవారం కన్నప్ప చిత్రంలోని పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సోమవారం నాడు కన్నప్ప నుంచి ప్రభాస్ పాత్రను రివీల్ చేశారు. రుద్రుడిగా ఈ చిత్రంలో ప్రభాస్ అద్భుతంగా కనిపించబోతున్నాడు. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు.. శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోషిస్తున్న పవర్ ఫుల్ పాత్రను అందరికీ పరిచయం చేశారు. ప్రభాస్ వేషధారణ, లుక్ చూస్తుంటే దైవత్వం ఉట్టి పడేలా కనిపిస్తోంది. ఇప్పటికే కన్నప్ప నుంచి శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ ఫస్ట్ లుక్ పోస్టర్లను చిత్రయూనిట్ రివీల్ చేసింది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, శరత్ కుమార్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు.



## 'తలా' తెలుగు అండ్ తమిళ్ ట్రైలర్

రణం మూవీతో దర్శకుడుగా సత్తా చాటిన అమ్మ రాజశేఖర్ మరోసారి అద్భుతమైన చిత్రంతో వస్తున్నాడు. తలా అనే టైటిల్ తో రూపొందుతోన్న ఈ చిత్ర ట్రైలర్ కు తెలుగులో అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఈ మధ్య కాలంలో ఇంత మంచి ట్రైలర్ రాలేదు అనే మాట ఇండస్ట్రీ నుంచి కూడా వినిపించింది. ఇక తాజాగా ఈ మూవీ తమిళ్ ట్రైలర్ ను వెర్సటైల్ ప్యాన్ ఇండియా యాక్టర్ విజయ్ సేతుపతి చేతల మీదుగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ ను చూసిన విజయ్ సేతుపతి సైతం చాలా చాలా ఇంప్రెస్ అయ్యారు. ఓ స్టార్ హీరో రేంజ్ లో కనిపిస్తోంది మూవీ అని ప్రశంసించారు. ఇలాంటి మూవీతో డెబ్యూ ఇవ్వడం అనేది ఖచ్చితంగా రాగిన్ రాజ్ కు చాలా పెద్ద కెరీర్ ను ఇస్తుందని కితాబునిచ్చాడు. తమిళ్ లో ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. విజయ్ సేతుపతి వంటి వారి నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో బిజినెస్ పరంగానూ తలా ఊహించిన దానికంటే చాలా ఫ్యాన్సీగా వెళుతోంది.

## 'ఆకాశంలో ఒక తార' పూజా కార్యక్రమాలతో ప్రారంభం

మల్టీటాలెంటెడ్, దక్షిణాది స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ సినిమా సినిమాకీ అభిమాన గణాన్ని పెంచుకుంటూ పోతోన్నారు. దుల్కర్‌కు ప్రస్తుతం తెలుగులో తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో తెలుగు ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ క్రేజీ డైరెక్టర్ పవన్ సాదినేనితో సినిమా చేస్తున్నారు. లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై



సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'ఆకాశంలో ఒక తార' అనే టైటిల్‌ను పెట్టారు. ఇక ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వినీదత్, గుణ్ణం గంగరాజు కలిసి ముందుకు వచ్చారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు ఈ చిత్ర నిర్మాణంలో భాగమయ్యాయి.




## 'కర్మ స్థలం'లో నటించడంతో చాలా సంతృప్తి కలిగింది- హీరోయిన్ అర్చన

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం 'కర్మ స్థలం'. ఈ సినిమాలో అర్చన శాస్త్రి, మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కర్మస్థలం అంటూ రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో కనిపించిన పాత్రలు, ఆ పోస్టర్‌ను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ఇక అర్చనా లుక్, గెటప్ ఈ పోస్టర్‌లో హైలెట్ అవుతోంది. బ్యాక్ గ్రౌండ్‌లో అమ్మవారి షాడో కనిపించడం చూస్తుంటే.. ఈ చిత్రానికి ఏ రేంజ్‌లో వీఎఫ్ఎక్స్‌ను వాడారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన అనంతరం.. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ.. 'మహిషాసుర మర్దిని కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. ఇంత మంచి సబ్జెక్ట్‌ని, కర్మ స్థలం వంటి అద్భుతమైన టైటిల్‌తో సినిమాను తెరకెక్కించిన రాకీ కి థాంక్స్. కథను చెప్పేందుకు వచ్చినప్పుడు రాకీని చూసి కొత్త వాడు కదా.. ఎలా తీస్తారో అని అనుకున్నాను. కానీ కథను అద్భుతంగా నెరేట్ చేశారు. కథను చాలా మంది అద్భుతంగా చెబుతారు. కానీ దాన్ని తెరపైకి తీసుకురావడంలో తడబడుతుంటారు. కానీ నిర్మాత శ్రీనివాస్ సహకారంతో దర్శకుడు సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. క్వాలిటీ పరంగా ఈ మూవీ పాన్ ఇండియ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమా పట్ల చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నాను. ఈ మూవీ నాకు చాలా ప్రత్యేకం. నా హృదయానికి ఎంతో దగ్గరైన చిత్రమిది. ఫస్ట్ లుక్ అద్భుతంగా ఉంది.

## 'ఇట్స్ కాంప్లికేటెడ్' అంటున్న సిద్దు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ చిత్రం కృష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో ఓటీటీలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్‌స్టెంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీ పై ఒక రిఫ్రెషింగ్ టేక్, ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు, రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డిజిటల్ లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది - ఈ సినిమా టైటిల్‌ను 'ఇట్స్ కాంప్లికేటెడ్'గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్ కి పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యింది. రానా దగ్గుబాటి, సిద్దు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పెరెపు ఓ హిలేరియస్ వీడియోతో ఈ అనౌన్స్‌మెంట్ చేశారు. ప్రమోషనల్ యాక్టివిటీస్ గురించి కూడా హింట్ ఇచ్చారు.





## 'కాంత' ఇంటెన్స్ ఫస్ట్ లుక్

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్,ప్రఖ్యాత సురేష్ ప్రొడక్షన్స్ భాగస్వామ్యంతో, సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన మల్టీ లింగ్వెల్ ఫిల్మ్ "కాంత"ను నిర్మిస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్ లో నటించగా, భాగ్యశ్రీ ఫీమేల్ లీడ్ గా, సముద్రఖని కీలక పాత్రలో కనిపించనున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంత ఫస్ట్ లుక్ పోస్టర్‌ను దుల్కర్ సల్మాన్ 13 సంవత్సరాల చిత్ర పరిశ్రమలో అద్భుతమైన ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేశారు. నిర్మాతలు విడుదల చేసిన రెండు పోస్టర్లు దుల్కర్ సల్మాన్ ను కొత్త హెయిర్ స్టైల్ తో కూడిన సూట్ లో అద్భుతంగా, ఇంటెన్స్ అవతార్ లో చూపిస్తున్నాయి. ఒక పోస్టర్ లో ఆయన సిగరెట్ తాగుతున్నట్లు, మరొక పోస్టర్ లో ఆయన ఫెరోషియస్ ఎక్స్ ప్రెషన్ తో కనిపించారు. 1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కిన "కాంత" ఆ ఎరాలో మానవ సంబంధాలు, సామాజిక, సంక్లిష్టతలను ప్రజెంట్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ 2012లో అరంగేట్రం చేసినప్పటి సక్సెస్ ఫుల్ గా కెరీర్ ని కొనసాగిస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144